నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
సోమవారం | 13 జనవరి 2025 | www.navatelangana.com

తాలేల్మలో దారుణ హత్య

బండరాళ్లతో కొట్టి చంపిన దుండగులు..


(ఫైల్)

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలం తాలేల్మ గ్రామ గట్టు సమీపంలో ఓ వ్యక్తిని బండరాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం నాదులాపూర్ గ్రామానికి చెందిన కర్రోళ్ల శ్రీనివాస్(30)ను తాలేల్మ గ్రామ గట్టు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో ముఖంపై కొట్టి హత్య చేశారు. ఆదివారం మధ్యాహ్నం అటువైపుగా వెళ్లిన కాపరులు మృతదేహాన్ని చూసి గ్రామస్తులకు తెలిపారు. వారు వెంటనే జోగిపేట పోలీసులకు సమాచారం అందించగా.. జోగిపేట సీఐ అనిల్ కుమార్, ఎస్సై పాండుతో పాటు పోలీస్ సిబ్బంది ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎవరు హత్య చేశారు... ఎందుకు చేశారు అనే విషయాన్ని ఆరా తీసున్నారు. శనివారం ఉదయం శ్రీనివాస్ తన బైక్ పై ఇంట్లో నుంచి వెళ్లినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. సంఘటన స్థలంలో మృతిడి బైకు, ఫోన్ కనిపించడం లేదు. డాగ్ స్క్వాడ్ బృందాలను పిలిపించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ అధికారులు కూడా అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు.

కాలుష్య జలాలు పోసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్ : సుల్తాన్‌పూర్ పరిధిలోని 381 సర్వే నెంబర్‌లో ట్యాంకర్‌తో కాలుష్య జలాలు పోసిన వారిపై చర్యలు తీసుకో వాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నాయిని నర్సింహా రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో సర్వీస్ రోడ్ పక్కన గల మోటార్ వెహికల్ సర్వీస్ సెంటర్ వద్ద, 381 సర్వే నెంబరులో పరిశ్రమల నుంచి ట్యాంకర్లతో తెచ్చిన విషపూరితమైన కెమికల్ వ్యర్థ జలాలను పారపోశా రన్నారు. నిత్యం మూగజీవులు తిరిగే ఈ ప్రాంతంలో ఇలాం టి నీటిని వదలడం బాధాకరమన్నారు. ఇలాంటి విషపూ రితమైన జలాలు పోయడంతో భూగర్భ నీరు విషపూరితం అవుతున్నాయన్నారు. కెమికల్ పరిశ్రమల నుంచి తెచ్చిన నీటిని ట్యాంకర్లతో ఎక్కడబడితే అక్కడ పారపోస్తున్నారని.. దాంతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయన్నారు. కాలుష్య మండలి అధికారుల నిర్లక్ష్యం, చూసిచూడనట్టు వ్యవహరించడం వల్లనే ఇలాంటి పరిస్థితులు జరుగుతున్నాయన్నారు. అక్కడ పారబోసిన కాలుష్యం నీటిని పరీక్షించి అది ఏ పరిశ్రమకు సంబంధించిందో ఆ పరిశ్ర మపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

న్యాల్కల్ మండలంలో దొంగల హల్చల్

ఒకేరోజు మూడు ప్రభుత్వ కార్యాలయాల్లో చోరికి యత్నం

ఓ వైన్స్ నుంచి రూ.20వేల నగదు అపహరణ





నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మూడు ప్రభుత్వ కార్యాలయాల్లో ఒకేరోజు చోరికి యత్నించ డంతోపాటు.. ఓ వైన్స్‌లో నగదును ఎత్తుకెళ్లడం సంచలనం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం అర్ధరాత్రి స్థానిక తహసీల్దార్, ఎంపీడీ వో, ఐకేపీ కార్యాలయాల్లో దొంగతనానికి దుండగులు ప్రయత్నించారు. ఆదివారం సెలువు దినం కావడంతో దొంగలు రెచ్చిపోయారు. బీరువాలోని ఫైళ్లను చిందర వందరగా పడేశారు. అలాగే సిద్దివినాయక వైన్స్‌లో రూ.20 నగదును అపహరిం చారు. ఒకేరోజు మూడు ప్రభుత్వ కార్యాలయాల్లో చోరీ యత్నం జరగడం స్థాని కంగా చర్చనీయాంశం అయింది. చోరికి గురించి తెలియగానే.. అప్రమత్తమైన మండల ఉపతహసీల్దార్ రాజిరెడ్డి, ఎంపీడీవో అధికారులు కార్యాలయాలకు చేరు కున్నారు. అలాగే జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, ఎస్సై రాజశేఖర్ ప్రభు త్వ కార్యాలయాలతోపాటు.. వైన్స్‌ను పరిశీలించారు. క్లూస్ టీమ్ ద్వారా పరిశీలన కొనసాగుతున్నది. కాగా ఉప తహసీల్దార్ రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు హద్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాలమహానాడు నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-జోగిపేట : ఆందోల్ హౌసింగ్ బోర్డులో మాలమహానాడు నియోజ కవర్గ నూతన కార్యాలయాన్ని మాల మహానాడు జిల్లా కోర్ కమిటీ, ఈసీ మెంబర్ అనంతయ్య, జిల్లా అధ్యక్షులు అందోల్ మల్లేశంలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాలల ఐక్యత కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మం లో నియోజక వర్గ అధ్యక్షులు కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు గోపాల్, ఆందోల్ మండల అధ్యక్షులు బహుజన ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రటరీ యాదయ్య, సంగారెడ్డి జిల్లా మాజీ వైస్ ఎంపీపీ సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు ఖైండ్ల అశోక్, దశరథ్, దీనబాంధవ్, సటికే రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

యువ రైతు రామకృష్ణకు అవార్డు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని రాళ్లకత్వ గ్రామానికి చెందిన యువరైతు ఆది రామకృష్ణ యువజన అవార్డు అందుకున్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఫౌండేషన్ ద్వారా ఈ అవార్డును ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదం డరాం చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. హైదరాబా ద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి యువ రైతులు పాల్గొని.. అధునాతన వ్యవసాయ పద్ధతులు, ఉత్పత్తి మార్కెటింగ్, తదితర నూతన టెక్నాలజీ విధానంతో వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న వారికి ఈ అవార్డులు అందజేశారు. ఈ అవార్డు రావడం పట్ల ఆనందంగా ఉందని రామకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం, సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ రాయుడు, కార్యదర్శి శ్రవణ్, ప్రతినిధులు రాజేష్, యువ రైతులు పాల్గొన్నారు.

జాతర మహోత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం.

- భానూర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్, కాట శ్రీనివాస్ గౌడ్
- ఇరువురు కలిసి ఫలహారం బండి ఊరిగింపు ప్రారంభం



నవతెలంగాణ-పటాన్ చెరు

జాతర మహోత్సవాలకు గ్రామాల్లో బంధుమిత్రగణంతో అహ్లాదకర వాతావరణం చోటు చేసుకుంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్‌చెరు మండలం భానూరు గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అండూర్ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారు అందరినీ సుఖసంతోషాలతో చూడాలని కోరుకున్నట్టు తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఈ జాతర మహోత్సవాలు వైభవంగా నిర్వహించడం మంచి పరిణామమన్నారు. అనంతరం ముఖ్య అతిధులకు నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, శ్రీశైలం, పాటి గోపాల్ యాదవ్, శివానందం, గోరేమియ, వి నారాయణ రెడ్డి, ముత్తంగి అశోక్, బంటు రాములు,నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభు గౌడ్, జితేందర్ గౌడ్, సుధాకర్ గౌడ్, మధు, శివ ,మహేష్, జాతర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా జర భద్రం

పటాన్‌చెరు సీఐ వినాయక్ రెడ్డి



నవ తెలంగాణ-పటాన్‌చెరు

సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా జర భద్రమని పటాన్ చెరు సీఐ వినాయక రెడ్డి ప్రజలకు సూచించారు. సంక్రాంతి సెలవులకు ప్రజలు తమ తమ ఊళ్ళకు వెళ్లేటప్పుడు ఇచ్చే సూచనలు సలహాలు పాటించాలన్నారు ఊరు వెళ్తున్నామన్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని, ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లో పెట్టుకోవాలని సూచించారు. డోర్స్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టం వాడాలని,ఇంటికి సి.సి కెమెరాలు వున్నవారు ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకుంటు ఉండాలన్నారు. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. అపరిచిత వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీస్‌లకు తెలియజేయాలన్నా రు. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ గుర్తించుకొని, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుందని, కొత్తవారిపై నిఘా ఏర్పాటు చేసుకోవాలని, ఇరుగు పొరుగు వారిని ఇంటిని ఓ కంట కనిపెట్టి ఉండమని చెప్పాలని, పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిదన్నారు. ఎవరయినా అనుమానితులు ఉంటే (పటాన్ చెరు పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656756, డిఐ నెంబర్ 8712656725, ఎస్ హెచ్ ఓ నెంబర్ 8712656724 కి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు.

ఉద్యోగ, కార్మికుల హక్కులకై పోరాడేది ఎర్రజెండానే

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉద్యోగ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే అని.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ (ఎం) నిరంతరం సమరశీల పోరాటాలు చేస్తున్నదని పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సంగారెడ్డి పట్టణంలో ఆదివారం ఇంటింటికీ సీపీఐ(ఎం) విరాళాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పేదలకు విద్యా, వైద్యం ఉచితంగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలక పార్టీలు ఎన్నికల సందర్భంగా ఎన్నో వాగ్దానాలు చేసి.. గద్దెనెక్కిన తర్వాత అన్ని మర్చిపోతున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలని అవలంభి స్తున్నదన్నారు. అంబానీ, ఆదాని లాంటి కార్పొరేట్లకు, ధనికు లకు ఊడిగం చేస్తున్నదన్నారు. ప్రభుత్వంపై వస్తున్న సంతృప్తిని పక్కదారి పట్టించడానికి మతోన్మాద ఎజెండాను అమ లు చేస్తున్నదని మండిపడ్డారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెద్దఎత్తున పెంచి.. సామాన్య ప్రజలపై భారా లు వేస్తున్నదన్నారు. రాజ్యాంగం పై, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలపై దాడి చేస్తున్నదన్నారు. వాటిని ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదల భూములు గుంజుకొని పెద్దలకు అప్పచెబుతున్నారన్నారు. ధరణిలో పేదల అసైన్మెంట్ భూములకు నేటికీ అనేక గ్రామాలలో పట్టా పాస్‌పుస్తకాలు రాలేదన్నారు. పేదలకు భూములు పం చింది ఇళ్ల స్థలాల కోసం పోరాడింది కమ్యూనిస్టుల ఎర్ర జెండానే అన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నదన్నారు. అలాంటి పార్టీకి సంబంధించిన రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగా రెడ్డిలో జరగనున్నాయని జయప్రదం చేయాలని కోరారు. 25న జరిగే భారీ బహిరంగ సభ లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అశోక్, నర్సింలు, మహేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సిర్గాపూర్ : ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం విరాళాల సేకరణ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. మహాసభల జయప్రదానికి ప్రజలకు వారికి తోచిన విరాళా లు ఇచ్చి ఆదరిస్తున్నారన్నారు. కాగా ఈ మహాసభల్లో ప్రజా, కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి పార్టీ ఉద్యమాలు చేస్తున్నదన్నారు. ఈ ఉద్యమాల్లో ప్రజలు, కార్మికులు భాగస్వామ్యం కావాల న్నారు. సంగారెడ్డిలో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్య లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) నాయకులు సతీష్, శివరాజ్ , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



విద్య, వైద్య రంగాల్లో వెనుకబడిన పటాన్‌చెరు

'ఇంటింటికి సీపీఐ(ఎం)'లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్య



నవతెలంగాణ-రామచంద్రాపురం

విద్యా వైద్య రంగాల్లో పటాన్‌చెరు ప్రాంతం చాలా వెనుకబడి ఉన్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్య అన్నారు. పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా రామచంద్రాపురంలోని ఎల్ఐజీలో ఆదివారం ఇంటింటికి సీపీఐ(ఎం) విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. పటాన్చెరు ప్రాంతంలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏమాత్రం కృషి చేయడం లేదన్నారు. పేరు లక్షల మంది విద్యార్థులు ఈ ప్రాంతంలో ఉన్నప్పటికీ విద్యా సౌకర్యాలు సరిగా లేవని.. ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీ, పటాన్చెరులో బాలికలకు ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల కావాలన్నారు. హైదరాబాద్ పక్కన ఉన్న పటాన్చెరు.. విద్యారంగంలో ఎందుకు వెనుకబడి ఉన్నదని.. పాలకుల చూపు ఎందుకు లేదని ప్రశ్నించారు. తక్షణమే విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని, అలాగే వైద్యరంగంలో కూడా తీవ్ర అన్యాయం జరుగుతున్నదని.. సరైన ఆసుపత్రిలు లేవన్నారు. రామచంద్రాపురంలోని ఈఎస్ఐ హాస్పిటల్‌ను కార్పొరేట్ హాస్పిటల్‌గా మారాలని కోరారు. పటాన్చెరు, ఇస్నాపూర్, బొల్లారం, బొంతపల్లిలో ఈఎస్ఐ హాస్పిటల్ తక్షణమే ఏర్పాటు చేయాలని, కార్మికులందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ కూడా మండలానికి ఒకటి వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. తెల్లాపూర్, అమీన్పూర్, బీరంగూడ కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదన్నారు. పటాన్చెరు మండలంలోని ఇస్నాపూర్, బొల్లారం, బొంతపల్లి, కాజిపల్లి గడ్డపోతారం కాలుష్య సమస్య తీవ్రంగా ఉందని, పరిశ్రమలు కాలుష్యాన్ని వెదజల్లు తున్నాయని వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రైల్వే విషయంలో అన్యాయం జరిగిందని, పటాన్చెరు వరకు రైల్వే లైన్ వేసి ఎత్తివేయడం మంచిది కాదన్నారు. తక్షణమే రైల్వే లైను పటాన్చెరుకు పునరుద్ధరించాలని అలాగే మెట్రోను సంగారెడ్డి వరకు పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 25 నుంచి 28వరకు సంగారెడ్డిలో జరగనున్న పార్టీ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసు, ఏడుకొండలు, సోమయ్య, శంకరు, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

వెలిమెల భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వెలిమెల గిరిజనులకు సంబంధించిన భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని.. అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులను విధుల నుంచి వెంటనే తొలగించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) కార్యకర్తల సమావేశాన్ని సంగారెడ్డిలోని సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. రాంచంద్రాపూర్ మండలం వెల్మెల తాండా గిరిజనుల భూములను బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడం దారుణమన్నారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 362 364లో గల భూములను గిరిజనులు 80ఏండ్లుగా సాగు చేస్తూ జీవనాధారం పొందుతున్నారన్నారు. ఇదే విషయాన్ని ప్రభుత్వాలకు, అధికారులకు విన్నవించినా పట్టాలు మాత్రం ఇవ్వలేదన్నారు. 2024 డిసెంబర్ నెలలో కొత్తగా 12 సర్వే నెంబర్లను సృష్టించి.. బడా పారిశ్రామికవేత్తలకు గిరజనుల భూములను రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం దుర్మార్గమన్నారు. పేద గిరిజనుల భూములు లాక్కొని బడా బాబులకు ఇవ్వడమేనా ప్రజా పాలన ప్రభుత్వం అని ప్రశ్నించారు. బడా బాబులకు కట్టబెట్టిన భూముల రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయాలని, తిరిగి ఆ భూములను గిరిజనులకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో గిరిజనులకు అండగా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ వేయకుండా రిక్రూమెంట్ ఎలా ?

కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్న అధికారులు

మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

నోటిఫికేషన్ వేయకుండా రిక్రూట్‌మెంట్ ఎలా చేస్తారు అని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ఆరోపించారు. స్థానిక మెడికల్ కళాశాలలో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో నోటిఫికేషన్ వేయకుండా.. పేపర్ ప్రకటన ఇవ్వకుండా తనకు అనుకూలంగా ఉన్న వాళ్లను కాంట్రాక్టర్లు ఉద్యోగులుగా తీసుకున్నారన్నారు. అధికారులు కాంట్రాక్టర్లకు తలొగ్గి ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అనేక ఏండ్ల నుంచి ఇక్కడ పనిచేస్తున్న కార్మికులను కాకుండా వేరే వాళ్ళని ఎలా తీసుకుంటారన్నారు. అందులో పని చేస్తున్న కార్మికులకు అన్ని అర్హతలున్నా.. వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా వేరే వారికి ఎలా ఇస్తారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు ఇచ్చిన వారిని తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న వారిని తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సదానందం, మహేందర్, నాగరాజు, సునీత, లక్ష్మణ్, శ్రీనివాస్, నాగార్జున, భాగ్యలక్ష్మి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు

మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండగ సందర్భంగా వేసే భోగి మంటలు అందరి జీవితాల్లో భోగ భాగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమని ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో ఆయురారోగ్యా లతో ఉండాలని ఆకాంక్షించారు. సంస్కృతి సాంప్రదాయా లు పరిమళించే ఈ సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలతో ప్రతి ఇంటా పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని సూచించారు. పండగ పూట పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో పెద్దలు జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని గుర్తు చేశారు. ప్రతి రైతు కుటుంబం ఆనందంగా గడుపుతున్నా రని రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి, సన్న వడ్లకి రూ.500 బోనస్,రైతు భరోసా రూ.12 వేలకు పెంచడం, ఇందిరమ్మ ఆత్మీయ కానుక ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సహాయం, కొత్త రేషన్ కార్డులు, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ఈ పండగ సందర్భంగా ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ఖబర్దార్


మాజీ జెడ్పీటీసి విజయ్ కుమార్, సీపీఐ(ఎం) నాయకురాలు బాలమణి

పనులు మొదలు పెట్టేవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయి: నస్కల్ గ్రామస్తులు



నవతెలంగాణ-నిజాంపేట

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన నస్కల్, రాంపూర్, నందగోకుల్, చల్మెడ, రోడ్డు పనులు మొదలుపెట్టి మధ్యలోనే నిలిపివేయడంతో నాలుగు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మండల మాజీ జెడ్పీటిసి పంజా విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నస్కల్ గ్రామ ప్రజలకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుపాయలకు, చర్చికి నిధులను తీసుకువచ్చిన ఎమ్మెల్యే నస్కల్ రోడ్డు పనులకు నిధులను ఎందుకు ఇప్పించడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఖబర్దార్ ఎమ్మెల్యే అంటూ మండిపడ్డారు. ఎన్నికలలో ప్రచారానికి వచ్చినప్పుడు ఈ రోడ్డు పరిస్థితి చూశారు కదా గెలిచిన తర్వాత రోడ్డును బాగు చేయిస్తానని చెప్పి ఇప్పటికీ సంవత్సరం అవుతున్నా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో హంగులు ఆర్భాటాలతో ప్రచారాలు చేసుకుంటున్నారు తప్ప అభివృద్ధి చేయడం లేదని ఏ ఒక్క రోడ్డు కూడా వేసింది లేదన్నారు. గతంలో మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మెదక్‌ను ఎలాంటి అభివృద్ధి చేయలేదని మాటలు చెప్తున్నారు తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. రోడ్డు పనులను మొదలు పెట్టనట్లయితే నాలుగు గ్రామాల ప్రజలతో గడపగడపకు తిరిగి పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు.



బీఆర్ఎస్ కాంగ్రెస్ దొందు దొందే

- సీపీఐ(ఎం) నాయకురాలు బాలమణి

సీపీఐ(ఎం) నాయకురాలు బాలమణి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం దొందు దొందే అనే విధంగా వ్యవహరిస్తుందన్నారు. నాలుగు గ్రామాలకు వెళ్లే రోడ్డు కంకర పోసి విడిచిపెట్టినందున ద్విచక్ర వాహనాలు నడవలేకపోతున్నాయని అనేక యాక్సిడెంట్లు అవుతూ ఎంతోమంది ప్రాణాపాయంలో హాస్పిటల్‌లో కాళ్లు చేతులు విరిగి అవస్థలు పడుతున్నారన్నారు. రోడ్డు పనులు మొదలు పెట్టనట్లయితే నాలుగు గ్రామాల నుంచి మహిళలను తరలించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లం యాదవ్, దేషెట్టి లింగం, దుబాసి సంజీవ్, శంకర్ గౌడ్ , సిద్ధ రాంరెడ్డి, జీపి స్వామి, అబ్దుల్ పాషా, జాల పోచయ్య, గరుగుల సుధాకర్, మెట్టు లింగం, తమ్మలి మురళి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెనా కళారూపాల ప్రదర్శన

నవతెలంగాణ-కొండాపూర్

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో కోలాటం శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.నాగభూషణం ఆదివారం హాజరై మాట్లాడారు. గ్రామ సీమల్లో అంతరించిపోతున్న కలలను బతికించుకోవాలన్నారు. గ్రామాల్లో కనుమరుగవుతున్న కోలాటం, డప్పుల నృత్యం, యక్షగానం, గంగిరెద్దుల కథలు కనుమరుగవుతున్నాయన్నారు. వృత్తిని నమ్ముకొని బతికే కళాకా రులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని.. ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. పింఛన్ సౌకర్యం కూడా ఇవ్వాలన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసుకున్నట్టు చెప్పారు. మల్లెపల్లి కోత్లాపూర్, తేర్పూర్, గంగారం, మల్కాపూర్ గ్రామాల నుండి కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోలాటం మాస్టర్ శంకర్ ప్రజానాట్యమండలి జిల్లా కోశాధికారివి.ఏసు, కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి కే. రాజయ్య, కళాకారులు అరుణ, లలిత, సంతోష, నీరజ, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సోషలిజంతోనే మహిళల సమస్యలు పరిష్కారం



నవతెలంగాణ-పటాన్‌చెరు

సోషలిజంతోనే మహిళల సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య అన్నారు. పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలను పురస్కరించుకొని మండలంలోని ముత్తంగిలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ.. మహిళల సమస్యలపై చిత్తు శుద్ధితో నిరంతరం పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే అని అన్నారు. మహిళల సమస్యలన్నీ సోషలిజంతోనే పరిష్కారం అవుతాయ న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సమస్యలు పరిష్కారం నకు ఎందుకు నోచుకోకపోవడం లేదన్నారు. మహిళల సమస్యల పైన పాలకులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మహిళల మీద హత్యలు, లైంగికదాడులు రోజురోజుకూ విపరీతంగా పెరుగుతున్నాయని.. అందులోనూ బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బాగా జరుగుతున్నా యన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. 33శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్యా, వైద్య రంగంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, మహిళలకు రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం, నాయకులు శ్రీనివాసు, రాజు, దేవలప్ప, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో వివేకానంద విగ్రహావిష్కరణ





నవతెలంగాణ-గుమ్మడిదల

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గుమ్మడిదల మండల కేంద్రంలో నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి చేతులమీదుగా ఆదివారం ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీల్లో వాలీబాల్ ప్రథమ బహుమతి పిఎఆర్ పటాన్చెరు, ద్వితీయ బహుమతి వర్తక సంఘం గుమ్మడిదల తృతీయ పిఎస్ఆర్ గుమ్మడిదల నాలుగో బహుమతి మైత్రి ఫౌండేషన్, కబడ్డీ, ప్రథమ బహుమతి యూనియన్ బ్యాంక్ ద్వితీయ సంఘం మహబూబ్‌నగర్, తృతీయ పిఎస్ఆర్ హన ్మాన్ వ్యాన్మాల గుమ్మడిదల, నాలుగో స్థానం కుత్బుల్లాపూర్, విజేతలకు నగదుతో పాటు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్,యువజన సంఘాల నాయకులు జి వెంకటేశం గౌడ్, ఆర్ఎస్ఎస్ వక్త అప్పల ప్రసాద్, మాజీ సర్పంచ్ చిమ్ముల నర్సింహ్మారెడ్డి, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఏ కృష్ణ మెదక్ సెక్రెటరీ కె రవీందర్, ట్రస్టు వైస్ ఛైర్మెన్ చిమ్ముల నరేందర్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ట్రస్టు సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పోస్టర్ విడుదల



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్
నారాయణఖేడ్, నల్లవాగు గురుకుల ప్రిన్సిపల్స్ లింగారెడ్డి, తిరుపతయ్య ఆధ్వర్యంలో కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్‌ను ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన విద్యార్థులు ఈ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాగా ప్రభుత్వం గురుకులాల్లో, సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచిందని.. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారాన్ని గురుకులాలు అందిస్తున్నాయన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల కన్నా.. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస చారి, గోవింద్ గురుకుల సిబ్బంది రామయ్య, ఉపాధ్యాయులు విఠల్, మల్లేశం, పండరి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన డీసీసీ కార్యదర్శి



నవతెలంగాణ-మనూర్
నాగలిగిద్దా మండలంలోని కారసగుత్తి గ్రామంలో నిర్వహించ తలపెట్టిన పీకేఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ క్రీడలు నిర్వహించడం చాలా సంతోషమని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం కల్పించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, శ్రీకాంత్, పండరినాట్ రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పాటిల్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.



తూముకుంట మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్
మండలంలోని తూముకుంట మాజీ సర్పంచ్ రాజు అనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతు న్నాడు. ఈ విషయం తెల్సుకున్న టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్ ఆసుపత్రికి వెళ్లి రాజును పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. రాజు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హసన్ జావీద్, బాలరాజ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద గాలిపటాలు ఎగురవేయొద్దు

నవతెలంగాణ-కొండాపూర్
ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల వద్ద గాలిపటాలు (పతంగులు) ఎగరవేయొద్దని కొండాపూర్ విద్యుత్ శాఖ అధికారి సిద్ధిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల వద్ద గాలి పటాలు ఎగరవేయడం ప్రమాదకరమన్నారు. బహిరంగ ప్రదేశాలు, మైదానాల్లో మాత్రమే గాలిపటాలు ఎగరవేయా లన్నారు. గ్లాస్ కోటింగ్ లేని కాటన్ మాంజాలు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. నైలాన్ సింథటిక్ మాంజాలు వాడొద్దని తెలిపారు. ఈ విషయాలన్నింటినీ యువతీ, యువకులు దృష్టిలో పెట్టుకొని ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా చిన్నపిల్లలు పతంగులు ఎగరవేసేటప్పుడు దగ్గర ఉండి చూసుకోవాలన్నా రు. మిద్దెలపై, బిల్డింగ్లపై, భవనాలపై ఉండి పతంగులు ఎగరవే యవద్దన్నారు. ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



క్యాలెండర్ ఆవిష్కరించిన కాటా శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం
బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పులగూర్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కాటా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన విజయవంతంగా కొనసాగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ నాయకులు రాములు, పాండు, తదితరులు పాల్గొన్నారు.



అమీన్‌పూర్ సీఐను కలిసిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-అమీన్‌పూర్
అమీన్‌పూర్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరేష్‌ను మాజీ జెడ్పీటీసీ గంగల సుధాకర్ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు సీతయ్య, మను కుమార్ ఆయన వెంట ఉన్నారు.



పల్లవి కిడ్జ్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-అమీన్‌పూర్
మున్సిపాల్టీ పరిధిలోని నర్రగూడెంలో గల పల్లవికిడ్జ్ పాఠశాలలో సంక్రాంతి ఆదివారం సంబురాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొని ప్రతిభను కనిపరిచారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల యాజ మాన్యం అభినందించింది. అనంతరం విద్యార్థులు వివిధ సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి, హేమలత, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మండలానికి 108 అంబులెన్స్ సేవలు ప్రారంభం

నవతెలంగాణ-వట్‌పల్లి
మండలానికి మంజూరైన 108 అంబులెన్స్‌ను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోషి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మండల కేంద్రానికి అంబులెన్స్‌ను మంజూరు చేశారన్నారు. అదేవిధంగా ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. త్వరలోనే ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు స్థల సేకరణ జరపాలని సంబంధింత తహసీల్దార్‌కు ఆదేశించినప్పటికీ... తహసీల్దార్ నిర్లక్ష్యంతో స్థల సేకరణ చేపడుతున్నారన్నారు. తహసీల్దార్, డిప్యూటీ తాసిల్దార్ నిర్వాహకంతో మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తున్నదన్నారు. ఎస్టీలకు సంబంధించిన 12 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు రెండేండ్లు కావస్తున్నా.. ఇంతవరకు రాకపోవడం తహసీల్దార్ నిర్లక్ష్యమేనన్నారు. అలాగే రైతుల సమస్యలు కూడా పరిష్కరించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రేగోడ్ మండల మాజీ ఎంపీపీ పాత్ర విట్టల్, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు నాగయ్య, హబీబ్, కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపాల్‌గౌడ్, కచూర్‌రావు తదితరులు పాల్గొన్నారు

వివేకానందుడి స్ఫూర్తితో ముందుకు సాగాలి

స్వామి వివేకానందా జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించా రు. వివేకానందా బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆచరణీయమని.. ఆయన స్ఫూర్తితో యువకులు ముందుకు సాగాలని పలువురు పిలుపునిచ్చారు.



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో వివేకానందా స్వామి విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ..స్వామి వివేకానంద స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలన్నారు.. మన దేశభక్తి, దేశ సంస్కృతి గురించి అనేక దేశాల్లో వివేకానందా ఎంతో గొప్పగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్‌సెట్, వివేకా నంద రాజేష్ చౌహాన్, రామకృష్ణ, మాజిద్ నర్సింలు, కౌన్సిలర్లు, ఆకాశ్ రావు పాటిల్, మనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు, చంద్రశేఖర్ ఆచార్య, మధుసూదన్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్, టీపీయుఎస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు. . బ్లడ్ డోనర్స్ క్లబ్ ఓం ప్రకాష్ ముజాహిద్ చిస్తీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ బాధ్యులు చంద్ర శేఖర్, ఆచార్య రాజ్ కుమార్, జైపాల్ రెడ్డి, తపస్ బాధ్యులు రమేష్, చంద్రకాంత్, రాజయ్య, జగదీష్ రతన్ సింగ్, సుదర్శన్, చంద్రశేఖర్, రామ కృష్ణ రెడ్డి, కిషన్, మచందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ నారాయణఖేడ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కంబపురం అశోక్ మాట్లాడుతూ.. యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, జిల్లా కార్యదర్శులు ఏసప్ప, నరసయ్య, హరిసింగ్, డివిజన్ నాయకులు శ్రీ రామ్ నాయక్,





రాములు, శివకుమార్, అప్పారావు, విష్ణు, దేవదానం, పంచాక్షరి, శివా నాయక్, శాంరావ్, రాములు, రాజుదాస్, విజయపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : జిల్లా కేంద్రంలోని వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూలమాల వేసి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వివేకానంద హిందూ మత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక-చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో చాటి చెప్పారన్నారు. తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారు. దేశ యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసి చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, నాగరాజ్ గౌడ్, పీఏసీఏ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, ఆశన్న గౌడ్, ప్రభు గౌడ్, పాండు, నందకిషోర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని ఐబి వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ (గ్రాడ్యుయేషన్స్) ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సి. అంజిరెడ్డి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పూలమాలవేసి ఘన నివాళ్లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, డాక్టర్ రాజు గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, బీజేపీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షులురవి తదితరులు పాల్గొన్నారు.

ఐబీలో వివేకానంద విగ్రహానికి రాష్ట్ర యువజన సంఘాల సమితి ఉపాధ్యక్షులు మిద్దెల గాలి రెడ్డి, ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ బోయిని శంకర్, రజక సంఘం ఉపాధ్యక్షులు చాకలి మొగులయ్య, పుల్లంగారి సురేందర్





తదితరుల ఆధ్వర్యంలో నివాళ్లర్పించారు.

తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, నెహ్రూ యువ కేంద్ర, ఎన్‌సిసి, యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా యువజన, క్రీడల శాఖ సహకారంతో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే పసల్వాది గ్రామంలోని స్వామి వివేకాన ంద విగ్రహానికి ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

అదేవిధంగా ఎస్‌వి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో.. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వేర్వేరుగా వివేకానందాజయంతి వేడుకలను నిర్వహించారు.

పటాన్‌చెరు : పట్టణంలోని వివేకానందా కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా భారత దేశ గొప్పతనాన్ని చాటి చెప్పారని కొనియాడారు. ఆయన పుట్టిన రోజును దేశ వ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు నరసింహారెడ్డి, అఫ్జల్, వంగరి అశోక్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురంలోని సాయి నగర్ కాలనీలో 'స్వామి వివేకానంద' జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మెన్ బలరాం ఆధ్వర్యంలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ.. స్వామి వివేకానంద సనాతన హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు అని కొనియాడారు. ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తూ అందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా రిటైర్డ్ ఎంఈఓ కృష్ణమూర్తి, సాయినగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్, సంతోష్ , గోపాలరెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, కృష్ణరెడ్డి, శ్రీను, నాగరాజు, రమణ ,పెంటరెడ్డి, శ్రీనివాస్, సాయి, యాదయ్య బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మనూర్ : నాగల్గిద్దా, మనూర్ మండలాల పరిధిలోని గ్రామాల్లో వివేకానందా జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఆయన విగ్రహానికి యువకులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన బోధనలు ఎంతో ఉపయోగకరమన్నారు.

జోగిపేట : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆర్ఎస్ఎస్, హిందు వాహిని, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక పంచముఖి హనుమాన్ దేవాలయం నుంచి బైకు ర్యాలీ పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. అనంతరం అందోల్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణేశ్వర్, పురం రాఘవేందర్, జే.ప్రభాత్ కుమార్, సయ్య సాయి, సుమన్, మణికంఠ, శ్రీనివాస్, పండరి, గాజుల అనిల్, సుభాష్, పవన్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.





కల్లుగీత కార్మిక సంఘం పోరాటాలు అభినందనీయం

ఆ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే చింతాప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి
కల్లుగీత కార్మిక సంఘం పోరాటాలు అభినందనీయం అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని క్యాంపు కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గౌడ కులస్తుల సంక్షేమం, కల్లుగీత కార్మికుల ఉపాధి, వృత్తి రక్షణ, కార్మికుల హక్కుల కోసం కల్లుగీత కార్మిక సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహించి.. వాటన్నింటినీ క్యాలెండర్‌లో ఆకర్షణ యంగా పొందుపరిచి క్యాలెండర్ తీయడం అభినందనీయ మన్నారు. పదేండ్లలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమం, కార్మికుల ఉపాధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించి ందన్నారు. చెట్టు పన్ను రద్దు చేయడం, మూసివేసిన కల్లు దుకాణాలు తెరిపించడం, జిల్లాలోని టీఎఫ్‌టీ మంజూరు చేయడం, కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు నిలిపివేయడం, హరితహారంలో ఈత,తాటి చెట్ల పెంపకాలు చేపట్టడం, చెట్టు మీద నుంచి పడి మరణిస్తే రూ.2 లక్షలు ఉన్న ఎక్స్‌గ్రేషియాను ఐదు లక్షలకు పెంచడం, బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం చేసిందన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులకు ఎన్నికల్లో అనేకమైన హామీలిచ్చినప్పటికీ ఏడాది కాలంలో ఏ ఒక్కటి అమలు చేయలేదని వెంటనే వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో కల్లుగీత కార్మిక సంఘం చేసే పోరాటాలకు బీఆర్ఎస్ తరపున తన తరపున సంపూర్ణ మద్దతు ఇస్తానని.. గౌడ కులస్తులందరికీ అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క నాగరాజు గౌడ్, మాజీ జెడ్పీటీసీలు మల్ల గౌడ్, మనోర్ గౌడ్, సీడీసీ మాజీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్ మాజీ ఎంపీటీసీ పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసం కోసం యువత నడుం బిగించాలి



నవతెలంగాణ-జహీరాబాద్
యువత క్రీడలతో పాటు వ్యక్తిత్వ వికాసం కోసం నడుం బిగించాలని జహీరాబాద్ ఎస్ఐ సిహెచ్ కాశినాథ్ అన్నారు. పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో జరుగుతున్న ఖిజర్ యపై గోల్డ్ కప్ సెమీ ఫైనల్.2కి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అల్ రౌండర్ అభిషేక్ ఫథక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతా యన్నారు. నేడు యువత కేవలం స్మార్ట్‌ఫోన్లపై ఆధారపడి రకరకాల వ్యసనాలకు గురవుతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో జహీరాబాద్ పట్టణంలో ఇంతపెద్ద ఎత్తున టోర్నమెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గెలిచినవారు ఉత్సాహంగానే ఉంటారని.. ఓడిన వారు మాత్రం విజయానికి నాందిగా తీసుకొని మరో మెట్టు ఎదగాలని ఆకాంక్షించారు. సేమి ఫైనల్.2 పోటీల్లో మస్కతి సీసీ హైదరాబాద్ పై నేషనల్ కలిమ్ ఎలె వన్ విజయం సాధించి ఫైనల్లో ప్రవేశించింది. జనవరి 14న జరగబోయే ఫైనల్ పోటీ డాలి సీసీ నగర్ కర్నూల్, నేషనల్ కలిమ్ ఎలెవన్ జహీరాబాద్ మధ్య జరగనుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అబుద్ యెఫై, ఆదం యాఫ్ఇ, సంతోష్ కుమార్, రాములు నేత, విజయరాథోడ్, అబ్దుల్లా, ఫిరోజ్, జ్యోతి పడాల్, అప్సర్ దిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



నవతెలంగాణ-ఝరాసంగం
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా విద్యార్థులలో స్నేహ భావం పెంపొందుతుందని స్థానిక ఎస్సై నరేష్ అన్నారు. ఆదివారం ఝరాసంగం మండల కేంద్రంలో ఈశ్వర్ పాటిల్, విజయ్ కుమార్ పాటిల్ నిర్వహించిన కంబాలపల్లి హనుమన్నపాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శరీర దారుఢ్యాన్ని పెంచడమే కాకుండా విద్యార్థుల్లో మంచి స్నేహ భావం పెంపొందించేకు దోహదపడతాయన్నారు. ఫైనల్లో ఝరాసంగం టీం, పట్లూర్ తాండ టీంలు తలపడగా.. పట్లూర్ తండ టీం ఘన విజయం సాధించింది. టోర్నమెంట్లో విజయం సాధించిన టీంకు రూ.50 ఎల నగదు, రన్నర్‌గా నిలిచిన టీంకు రూ.26 వేల నగదు బహుమతితో పాటు కప్పులను ఎస్సై చేతుల మీదుగా అందజేశారు. టోర్నమెంట్ వీక్షించడానికి వచ్చిన ప్రేక్షకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకటేశం, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, మాజీ సర్పంచ్ బసవరాజ్ పా టిల్, నాయ కులు ఎజాస్ బాబా, ఫారూఖ్ పాటిల్, రాజ్ కుమార్, బసవరాజ్, కిషన్, మారుతి, నర్సింలు, గోపాలకృష్ణ, మాణిక్ యాదవ్, శివశంకర్, ఆర్గనైజర్ సద్దాం హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

మనూర్‌లో వాలీబాల్ పోటీలు



నవతెలంగాణ-మనూర్
మండలం కేంద్రమైన మనూర్‌లో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్టు దోసపల్లి బీరదార్ దత్తు తెలిపారు. పోటీలో పాల్గొనే వారు రూ.500 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 14వ తేదీ (మంగళవారం)న డ్రా తీస్తారని.. బుధవారం రోజున పోటీలు జరుగుతాయన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.15,000వేలు, రెండో బుహుమతిగా రూ.7500 వేలు ఇవ్వనున్నట్టు చెప్పారు. సంక్రాతి పండుగ సందర్భంగా ఈ పోటీలు ఏర్పాట్లు చేశామని.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పోటీలు జరుతాయన్నారు. కాబట్టి అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసాల్లో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా సాధికారత పట్ల ప్రియాంక గాంధీ అచంచల మైన అంకితభావం.. మెరుగైన భారతదేశం కోసం ఆమె దృష్టి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ షెట్, పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి, ఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-వట్‌పల్లి
మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పలువురు లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోషి కార్యకర్తలతో కలిసి ఆదివారం అందజేశారు. ఆయా గ్రామాల్లోని 34 మంది బాధితులకు రూ.14 లక్షల 14వేల 500 విలువ గల చెక్కు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రేగో డ్ మండల మాజీ ఎంపీపీ పత్రివిటల్, ఏఎంసీ వైస్ చైర్మెన్ ఈశ్వరయ్య, ఏఎంసీ డైరెక్టర్ నాగయ్య, హబీబ్, మాజీ సర్ప ంచ్ సంగారెడ్డి, లయన్స్ క్లబ్ జోన్ కోఆర్డినేషన్ పెద్దన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు

ఉసికెబావిలో వైభవంగా ఉర్సు ఉత్సవం



నవతెలంగాణ-అమీన్‌పూర్
మున్సిపాల్టీ పరిధిలోని ఉసికెబావి గ్రామంలో హజ్రత్ సయ్యద్ సదుల్లా హుస్సేని షా బాబా దర్గాలో నిఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. ఈ ఉత్సవాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ నిర్వాహకులు శ్రీనన్నని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జోగిపేట
అందోల్ మండలం సంగుపేట లక్ష్మీదేవి ఫంక్షన్ హాల్ లో 2002-2003 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి హాజరైన పూర్వ విద్యార్థులు తమ తమ పూర్వ ఆత్మీయత అనుభవాలు, హ్యాపీ డేస్‌ను.. విద్యార్థులుగా ఉన్నప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని పూర్వ ఉపాధ్యా యులు పేర్కొన్నారు. చిన్నారులను చక్కటి మార్గంలో విద్యావంతులను చేయాల ని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మొబైల్స్‌ను దూరంగా ఉంచి ఇప్పటి నుండే పద్ధ తులను అలవర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ చంద్ర శేఖర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాపయ్య, మచెందర్, హరికృష్ణ, సూర్య ప్రకాష్, ఆర్గనైజర్స్ రవీందర్ శ్రీనివాస్ కృష్ణ సందీప్ నాగార్జున సందీప్ సత్యనారాయణ 2002-2003 బ్యాచ్ పూర్వ బాలికలు బాలురు వంద మంది వరకు పాల్గొన్నారు.

అందోల్ స్కూల్‌లో సరస్వతి విగ్రహ ఏర్పాటుకు కృషి..
అందోల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపనకు విద్యార్థులంతా ఉపాధ్యాయుల సమక్షంలో తొలి తీర్మానం చేశారు. దీనికి ఆరు నెలల్లో అందోలు స్కూల్ లో సరస్వతి విగ్రహ ఏర్పాటుకు చేస్తామని తెలిపారు.

లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి ఆధ్వర్యంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమానికి సన్నాహక రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7 న నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతులు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతోనే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు అనే కార్యక్రమాన్ని ట్యాంక్ బండ్ పై భారీ స్థాయిలో సభ నిర్వహించి, ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు ఊషన్నగారి మురళి, ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు, జర్నలిస్టు చండి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సర్గల రాములు, తూప్రాన్ మండల అధ్యక్షులు దొంతి స్వామి, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కన్వీనర్ ముత్తిగళ్ళ ఇమ్మాన్యుయేల్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సత్యనారాయణ, ముత్తిగళ్ళ రవి, చంద్రశేఖర్,సత్యనారాయణ, రామస్వామి, వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ అండ

- నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

కార్పొరేట్ ఆసుపత్రులలో మెరుగైన చికిత్సలకు తహతుకు మించి ఖర్చులు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని ఆమె నివాసంలో శ్రీ రామా ఆగ్రో సీడ్ కంపెని వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్, సీడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ యాదవ్, ప్లాంట్ మేనేజర్ మహేందర్, సేల్స్ మేనేజర్ ఆంజనేయులు, నాయకులు ముత్యాలు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఫలాలను ప్రతి ఇంటింటికి అందిస్తాం

- పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి.
- మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-శివ్వంపేట

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తప్పకుండా అందజేస్తామని పీసీసీ రాష్ట్ర ప్రధానకార్య దర్శి, నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు. ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తతో మండలంలోని పలు గ్రామాలలోని లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి, రాజిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. సంక్రాంతి పండగ తర్వాత మరిన్ని హామీలు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ప్రజల ముఖాలలో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతకు ముందు శివ్వంపేటలో రాజిరెడ్డి, సుహాసిని రెడ్డికి నవీన్ గుప్త తన అనుచరులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉమా లక్ష్మీకాంతారావు, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, వారాల గణేష్, వంజరి గౌరీశంకర్, బానూరి నారగౌడ్, గడ్డమీది కృష్ణగౌడ్, చింతల లక్ష్మారెడ్డి, గడ్డం రాజు, భవన్నగారి శ్రీనివాస్, కములయ్య వెంకటేష్, ఆచారి, ప్రభులింగం, మైనార్టీ నాయకులు షేక్ అలీ, ఒగ్రె మహేష్, కార్తీక్, పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న యాదాద్రి డీఈఓ



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల వన దుర్గ భవాని మాతను ఆదివారం యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి కంగుల సత్యనారాయణ సకుటుంబ సమేతంగా దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదల ప్రకారం వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

ఫిబ్రవరి 15న సెలవు ప్రకటించాలి



నవతెలంగాణ-టేక్మాల్

సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవుదినం ప్రకటించాలని ఉమ్మడి మెదక్ జిల్లా సమాచార కార్యదర్శి రాజు నాయక్, మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ చౌహాన్‌లు కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినం ప్రకటించాలని పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వహించాలని నిర్ణయించారు. అందులో భాగంగా టేక్మాల్ మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాల పోస్ట్ కార్డుని ఉత్తరాలు రాయించారు. స్వాతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు గడుస్తున్న బంజారాల ఓటుతో ఎన్నో ప్రభుత్వాలు గద్దెనెక్కినా, గురువు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినం ప్రకటించలేదన్నారు. కావున పీఎం, సీఎంలకు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినం ప్రకటించాలని పోస్ట్ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సక్రు నాయక్, రెడ్యా నాయక్, మోహన్ నాయక్, లంబాడి ఐక్యవేదిక మెదక్ డిస్టిక్ ఇన్చార్జి చంద్రశేఖర్ మూడవత్, శ్రీనివాస్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

తోటి స్నేహితునికి ఆర్థికసాయం



నవతెలంగాణ-శివ్వంపేట

తమతో కలిసి పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు ఆకస్మికంగా మరణించగా విషయం తెలుసుకున్న స్నేహితులు అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని పెద్దగొట్టిముక్కల గ్రామానికి చెందిన మస్కురి రవి గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న రవితో కలిసి చదువుకున్న గోమారం ఉన్నత పాఠశాల 2000-01 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు పరామర్శించి, తమకు తోచిన విధంగా తలాకొంత జమచేసి రూ.32 వేల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. చిన్నప్పటి నుంచి అందరిలో కలుపుగోలుగా ఉండే రవి అతి చిన్న వయసులో మరణించడం బాధాకరమని, ఆయన కుటుంబానికి మరింత సహకారం తప్పకుండా అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గోమారం టెన్త్ బ్యాచ్ నర్సింగ్ గౌడ్, బాలకుంద ఇంద్రేష్, హనుమంతు, బాబు, గుండ నాగరాజు, యాదగిరి, రాజు, ఆంజనేయులు, నాగరాజు, నీరుడి నర్సిములు, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

గత మూడు రోజుల క్రితం మండల పరిధిలోని బచురాజ్ పల్లి గ్రామానికి చెందిన రామావత్ కసిన్యానాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని కే.వెంకటాపూర్ గ్రామానికి చెందిన సంఘ సేవకులు ముత్యాల సత్యనారాయణ రెడ్డి తన సన్నిహితుల ద్వారా మృతుని కుటుంబానికి రూ.5000లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమావత్ నరేందర్ నాయక్, విట్టల్ నాయక్, జైపాల్ నాయక్, శంకర్ నాయక్, వస్త్రం నాయక్, గాజులపల్లి స్వామి, గన్యా నాయక్, బాల్య నాయక్, నేనవత్ రాజ్యు, హరి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రానికి చెందిన కమ్మరి నాగరాణి భర్త రామచంద్రంకు కాంగ్రెస్ నాయకులు రూ.27 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం అందజేశారు. శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ప్రభుత్వము అండగా ఉంటుందని సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో ఉపయోగపడుతున్నాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో చెక్కులు మంజూరు చేయించడం జరిగిందని ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజా మహేందర్, వెంకటేష్ గౌడ్, నసిరుద్దీన్, వెంకట్, రాజేందర్ గౌడ్, రామావత్ రాజు, జీడి భుమా గౌడ్, రామ్ చందర్, బక్కోళ్ల బాగులు, పాల్గొన్నారు.

నేటి నుంచి సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని పాల్వంచ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుబ్బగార్ల సుధాకర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. 13వ తేదీ సాయంత్రం 7 గంటలకు భోగిమంటలు వేస్తూ ఆటపాటల తో ఆనందంగా గడపాలని నిర్ణయించారు. 14వ తేదీన ఉద యం 8 ఎనిమిది గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ఇవ్వడం జరుగుతుం దని ఆయన తెలిపారు. 15వ తేదీన ఉదయం 10:00 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కైట్ ఫెస్టివల్ నిర్వహించి, విజేతలకు బహుమతులు ఇవ్వడం జరుగుతుం దన్నారు. అంబేద్కర్ కమిటీ గ్రూప్ సభ్యులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పుష్కలంగా నీళ్లు..జోరుగా వరి నాట్లు

- యాసంగి సీజన్లో సాగు విస్తీర్ణం పెరిగింది







నవతెలంగాణ-వెల్దుర్తి

యాసంగిలో వరి సాగు జోరుగా సాగుతుంది. ఎక్కడ చూసినా రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. అందుకు తగ్గట్టుగానే వరి నారుమల్లు పోసుకొని పొలాలను దున్ని నాట్లు వేస్తున్నారు. వాన కాలంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఆశించిన దాని కంటే ఎక్కువగా పంటలు పండాయి. ప్రస్తుతం చెరువులు, డ్యాము, బోర్లలో పుష్కలమైన నీళ్ల ఉన్నాయి. అలాగే హకీంపేట్ ప్రాజెక్టులో కూడా నీటితో కలకలాడుతున్నాయి. దీంతో కర్షకులు వరిసాగుపై ఆసక్తి చూపుతున్నారు.

ముమ్మరంగా వరి నాట్లు

ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో యాసంగి సీజన్లో వరి సాగు విస్తీర్ణం పెరిగింది. ఇందుకోసం రైతులు దుక్కులు దున్ని సిద్ధం చేసుకుంటున్నారు. మరికొందరు నాట్లు సైతం పూర్తి చేశారు. హకీంపేట డ్యాం కింద వరి నాట్లు దాదాపు 80 శాతం నాట్లు పూర్తయినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

ఉమ్మడి మండలాల్లో 23 వేల సాగు

ప్రస్తుతం యాసంగిలో ఉమ్మడి మండలాల వ్యాప్తంగా వారి సాగు 23 వేల ఎకరాల్లో వరి పండించనున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. వ్యవసాయ అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకుని అన్ని గ్రామాల్లో చెరువుల కింద డ్యామ్ కింద వరినాట్లకు సమయాత్తం చేశారు. గత ఏడాది మాసాయిపేట్ వెల్దుర్తి మండలాలకు కాలేశ్వరం జలాలు వచ్చి ఆ నీటితో చెరువులను నింపడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో చివర్లో నీటి విడుదల ఉంటుందో లేదో అని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు సలహాలు సూచనలు అందిస్తాం..



రైతులకు కావలసిన సలహాలు సూచనలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారిని ఝాన్సీ యాసన్, మాసాయిపేట మండల వ్యవసాయ అధికారి రామస్వామి రావులు తెలిపారు. సీజన్లో ప్రస్తుతం మండల వ్యాప్తంగా వరి నాట్లు వేసుకుంటున్నారు. రైతులకు సరిపడా ఫర్టిలైజర్ అందుబాటులో ఉంచామన్నారు. నాట్లు వేశాక తెగుళ్ల చీడపీడలు ఆశిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంట వెంటనే తెగులు రాకుండా జాగ్రత్త పడడానికి నివారణ చర్యలు తీసుకోవడానికి తగు సూచనలు సలహాలు అందజేస్తామన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి

- వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి
- ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి
- పిహెచ్ సిలలో మందులు అందుబాటులో ఉండాలి
- ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-మెదక్ టౌన్

వైద్య శాఖకు సంబంధించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ మెదక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం ను ఆకస్మికంగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికలు, మందుల స్టాక్ రిజిస్టర్ , ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని సబ్ సెంటర్, పిహెచ్ సి, జిల్లా ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పిహెచ్ సిల వైద్య అధికారులతో, ఏఎన్ఎం, ఆశలతో ఓపి, గర్భిణీ నమోదు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పిహెచ్ సి వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బందితో రివ్యూ చేసుకోవాలన్నారు. వైద్య శాఖకు సంబంధించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి రావాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల లో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్‌బిఎస్‌కే టీం క్షుణ్ణంగా పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రసవాలు జరగాలని, ప్రయివేట్ ఆసుపత్రిలో అధిక సంఖ్యలో సిజెరియన్ ఆపరేన్లు జరుగుతున్నాయని, దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ గైనకాలజిస్ట్, డాక్టర్స్, సిబ్బందికి ప్రసూతి సేవలపై ఓరియెంటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. సబ్ సెంటర్ , పిహెచ్ సిల వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు. ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు పోటీతత్వం కలిగి ఉండాలి

- జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట : గెలుపోటములు ఆటలపోటీలలో సహజమేనని,, ప్రతి ఒక్కరూ పోటీతత్వం కలిగి ఉండాలని జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. యువజన వారోత్సవాలు, సంక్రాంతి సంబరాలులో భాగంగా మండలంలోని శబాష్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ, అయ్యగారి యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహిళల ముగ్గుల పోటీలు, వాలీబాల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తతో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళలు తన మేధస్సుకు పదును పెట్టి, పండగ ప్రాముఖ్యతను ముగ్గులో కనబరస్తూ రంగు రంగులతో అందమైన ముగ్గులను వేసి అందరితో శబాష్ అనిపించుకోవడం అభినందనీయమని అన్నారు. చేతి ముగ్గులు వేసిన రామమ్మ కిష్టమ్మకు పీసీసీ ప్రధానకార్యదర్శి ఆవుల రాజిరెడ్డి తన స్వంతంగా 2 వేల రూపాయలను అందజేశారు. వాలీబాల్ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు అయ్యగారి యాదగిరి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉమా లక్ష్మీకాంతారావు, కరుణాకర్ రెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షులు సత్తయ్య, వారాల గణేష్, వంజరి గౌరీశంకర్, గడ్డం రాజు, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు

గూండా రాజకీయాలకు పాల్పడుతున్న రేవంత్‌రెడ్డి

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల మనసును దోచుకోవాలని అలా కాకుండా ప్రశ్నించే గొంతును కోయాలనే ఉద్దేశ్యంతోనే రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో గూండా రాజకీయాలకు తెరలేపారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా మండలంలోని దండుపల్లి వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో దొంగ హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి పరిపాలన చేతకాక ప్రజల దృష్టిని మరల్చడానికే ఎవరు విమర్శిస్తే వారిపై దాడులు చేసి గూండా రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. అన్నారు. రేవంత్‌రెడ్డిది ఫ్యాక్షన్ మనస్తత్వమని, ఫ్యాక్షన్ రాజకీయాలను తీసుకువచ్చి తెలంగాణను భ్రష్టుపట్టించాలని చూస్తున్నట్టు పేర్కొన్నారు. పాలన చేతకాని రేవంత్‌రెడ్డి ఎవరు ప్రశ్నిస్తే వారిపై దాడులకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావ్‌పై పాడికౌశిక్‌రెడ్డిలే కాకుండా భువన గిరిలో పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడినట్టు ఆయన పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి వైఖరిని మార్చుకుని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఉప యోగించుకోవాలని సూచించారు. ఇలాగే గూండా రాజకీయాలకు పాల్పడితే రానున్న రోజుల్లో తెలంగాణ పొలిమేరలదాక తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరిం చారు. మాజీ ఎంపీటీసీ పొట్టొల్ల లతా వెంకట్‌గౌడ్, కత్తుల స్వర్ణలత వెంకటే ష్, నాయకులు దాసరి నరేష్‌ముదిరా జ్, పంజా భిక్షప తి, బండారు భిక్షపతి, బండి నరేందర్‌గౌడ్, కోనేరు సురేష్, సాయిరాంగౌడ్, మహేందర్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బూరుగుపల్లి రైతు బీమా స్కామ్‌లో మరో వ్యక్తి అరెస్టు, రిమాండ్

నవతెలంగాణ హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలో బతికి ఉన్న వ్యక్తిపై రైతు బీమా డబ్బులు స్వాహా చేసిన విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన పోతగల శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై తెలిపిన విచారణలో భాగంగా తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ విస్తీర్ణ అధికారి స్వాతి గత నెలలో హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి మోసం చేసి బీమా డబ్బులు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీమా డబ్బులు పొందేందుకు పథకం రూపొందించారు. మల్లేశం 15 జనవరి 2021లో మృతి చెందినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ వద్దకు వెళ్లి డెత్ సర్టిఫికెట్ కోసం ఫిర్యాదు చేశారు. వ్యక్తి మృతి చెందినట్లుగా నిర్ధారించి 7 ఏప్రిల్ 2021న డెత్ సర్టిఫికెట్ మంజూరు చేశారు. అనంతరం భార్య పద్మ వ్యవసాయ శాఖ అధికారులకు డెత్ సర్టిఫికెట్‌తో పాటు రైతు బీమా కోసం దరఖాస్తు చేయగా వ్యవసాయ శాఖ అధికారులు ఊరిలో ఎలాంటి నిర్ధారణ చేసుకోకుండానే రైతు బీమా డబ్బులు మంజూరు చేసి ఐదు లక్షల రూపాయలు మల్లేశం భార్య పద్మ బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. మరింతగా విచారణ జరిపిన పోలీసులు నిందితురాలు లెంక పద్మను తన బ్యాంక్ ఖాతా నుంచి తన భర్త చనిపోయినట్లు తప్పుడు మరణ ధృవీకరణ పత్రాలు సృష్టించడానికి సహకరించిన అదే గ్రామానికి చెందిన పోతగల్ల శ్రీనివాస్ బ్యాంక్ ఖాతాకు ఒక లక్ష రూపాయలు తన ఖాతా నుంచి ట్రాన్స్ ఫర్ చేసినట్లు తమ విచారణలో బ్యాంక్ ఖాతా స్టేట్మెంట్‌లో తేలిందన్నారు. విచారణ చేయగా నిందితుడు కూడా నేరాన్ని అంగీకరించాలని పేర్కొన్నారు. శనివారం రాత్రి అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. ఈ కేసు ఇంకా విచారణలో ఉందని, అందులో ఇంకా ఎవరైనా నిందితులని తేలిన ఎంతటి వారైనా, వారిని కూడా విడిచిపెట్టే ప్రసక్తే లేదని, అరెస్టు చేసి కోర్ట్ ముందు ఉంచుతామని హెచ్చరించారు.

కష్టపడి పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది

- యువత వివేకానంద ఆశయసాధనలో ముందుండాలి
- మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

పార్టీ అభివృద్ధితో పాటు పార్టీకోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సూచించారు. స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలలో బాగంగా మండలంలోని కాళ్ళాకల్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సామూహిక వనభోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సారెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం పాటుపడాలని సూచించారు. ఆయన స్ఫూర్తితోనే ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, కోనాయిపల్లి నాయకులు మన్నె కళ్యాణ్‌ముదిరాజ్, నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, మాజీ ఎంపీటీసిలు నాయిని లక్ష్మినర్సింలుగౌడ్, ర్యాకల కృష్ణాగౌడ్, లద్దిపీర్ల శ్రీనివాస్‌గౌడ్, పల్లపు రమేష్, వంగాల రమేస్‌గౌడ్, పాల అశోక్, మాజీ ఉపసర్పంచ్ రాజుయాదవ్, కడపల రాజు, శోభన్‌రాజ్‌గౌడ్, అఫ్సర్, సత్యనారాయణ పాల్గొన్నారు

వివేకానందునికి ఘనంగా నివాళులు





నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జంపాల రాజేష్ ఆదేశాల మేరకు స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా పట్టణంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భీమరి సాయి సమ్మర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్, కేశవ్, దుర్గరాజ్ యాదవ్, అజయ్, నవీన్, చింటూ, స్నేహేశ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట

మండల వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. మండలంలోని దొంతి గ్రామంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుని అడుగుజాడలలో యువత నడవాలని సూచించారు. జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, పీసీసీ ప్రధానకార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పణిశశాంక్ శర్మ, సీనియర్ నాయకులు ఉమాలక్ష్మీకాంతారావు, పులిమామిడి నవీన్ గుప్త, కరుణాకర్ రెడ్డి, ఆముద యాదగిరి, భవన్నగారి శ్రీనివాస్, వారాల గణేష్, నారాగౌడ్, వంజరి గౌరీశంకర్, షేక్ అలీ, పాల్గొన్నారు.

మహిలలకు ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-మనోహరాబాద్

మన తెలుగు పండుగలను మన సాంప్రదాయాలను గౌరవిం చుకోవడం మనందరి విధి అని ఇలాంటి కార్యక్రమాలు భావితరాలకు మన గొప్పతనాలను తెలియ చెబుతా యని గ్రామ ప్రజలు నాయకులు తెలిపారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో గ్రామానికి చెందిన మహిళ లు, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలో వేసిన ముగ్గులు అందరిని ఆకర్శించాయి. అనంతరం ముగ్గులలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థాయిలను గుర్తించి వారికి బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమ తుల దాత సాయికిరణ్ కుమార్ యాదవ్ అందజేశారు. నేచర్ ఐకాన్ యూత్‌తో పాటు నాయకులు దాసరి నరేష్మ ఉదిరాజ్, వంగాల రమేష్‌గౌ డ్, లక్ష్మినర్సింలుగౌడ్‌లతో పాటు గ్రామ యువత నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని పిల్లుట్ల గ్రామం లో మహిళలకు సంక్రాంతి పండగ ముగ్గుల పోటీలను గ్రామ చావిడి వద్ద దాత బుర్ర మురళీ గౌడ్ ఆధ్వర్యంలో తన స్నేహితుల బృందం సహకారంతో కలిసి ఆదివారం నిర్వహించారు. ముగ్గుల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనగా, అందంగా, చూడముచ్చటగా రంగు, రంగులతో వేసిన ముగ్గులను నర్సాపూర్ నుంచి ప్రత్యేకంగా వచ్చిన సెలక్షన్ టీం సభ్యులు పరిశీలించి విజేతలను ప్రకటించారు. ముగ్గుల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరించిన సంద్ర మానస మొదటి బహుమతిగా కుట్టు మిషన్, రెండవ బహుమతి బుర్ర శ్రీవాణికి మిక్సీ, మూడవ బహుమతి జనుముల జాహ్నవికి రైస్ కుక్కర్, నాలుగవ బహుమతి రెడ్డిపల్లి లక్ష్మీకి హార్డ్ బాక్స్‌ను దాత మురళీ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాఘవరెడ్డి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదా యాలను కాపాడడానికి, ముగ్గులలో మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, అతి చిన్న వయ స్సులో తన స్వంత డబ్బులతో సేవా కార్యక్రమాలను చేపడుతూనే, గ్రా మంలో ముగ్గుల పోటీలను నిర్వహి స్తున్న బుర్ర మురళీ గౌడ్‌ను గ్రామస్తుల తరుపున అభినందిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు హంసాన్ పల్లి చంద్రశేఖర్ రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ పిల్లి మధు, బొమ్మిరాల ప్రభు, బండారి ముత్త య్య,పెద్దపులి సతీష్,గుర్రాల బాలేష్, దినేష్ రెడ్డి, బొమ్మిరాల శంకర్, కరుణాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

చిన్నారులకు పలకలు, వాటర్ బాటిల్స్ పంపిణీ

నవతెలంగాణ-చేర్యాల



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని 11వ అంగన్వాడీ కేంద్రానికి ఆదివారం తుమ్మలపల్లి అనూష గణేష్ పలకలు, వాటర్ బాటిల్స్ అందజేయగా వాటిని స్వామి వివేకానంద విగ్రహం వద్ద 20 మంది చిన్నారులకు చేర్యాల సీఐ ఎల్.శ్రీనివాస్, పురోహితులు మర్మాముల రామచంద్ర మూర్తి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి ఏడాది స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి తుమ్మలపల్లి అనూష గణేష్ అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే రైతు భరోసా ఆశ

- ఏటుజెడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జుబేర్ పాషా

నవతెలంగాణ-ములుగు



స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు, ఇతర సంక్షేమ పథకాల పేరుతో ఆశ చూపుతోందని ఏ టు జెడ్ వ్యవస్థాపక అధ్యక్షులు జుబేర్ పాషా ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రకటించారు. కానీ ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ నేటికీ ఆరు గ్యారెంటీలు 420 హామీలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా అమలు చేయబోతున్నట్లు ప్రకటించడం ప్రజల దృష్టిని మరల్చడమేనని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గ్రామాల్లో సర్వేలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించి రాష్ట్రంలో అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు.

తోటపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో ఆదివారం బాలవికాసా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ హాస్పిటల్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు బీపీ, షుగర్ వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వరకు మందులను అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైఎస్ చైర్మెన్ బంక చందు, లక్ష్మీ నరసింహ హాస్పిటల్ డాక్టర్ సంధ్యారాణి, బాలవికాస సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు సందర్భంగా ఇన్సాన్ పల్లి గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా బాలరాజ్ కృష్ణమూర్తి పాల్గొని నిరుపేద 16 కుటుంబాలకు 25 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువకులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-కొండపాక



మండల పరిధిలోని విశ్వనాథ్ పల్లి గ్రామానికి చెందిన గొడుగు కనకవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోడెల మల్లేశం 50 కిలోల బియ్యం వారి కుటుంబానికి అందజేశారు.

బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మికి ఘన సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

బీసీ కమిషన్ సభ్యురా లు రంగు బాల లక్ష్మిని చేర్యాల పట్టణ ప్రముఖ డాక్టర్ తుంగ రఘునందన్ రానా ఆధ్వర్యంలో ఆదివా రం పట్టణ కేంద్రంలో పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రానా మాట్లాడుతూ చేర్యాల ప్రాంత బిడ్డగా బాల లక్ష్మి ఈ స్థాయికి ఎదగడం హర్షనీయమన్నారు. ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు పట్టణ కేంద్రానికి విచ్చేసిన ఆమెను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభి గౌడ్, అందె అశోక్, ప్రముఖ జర్నలిస్ట్ అనుముల నర్సిరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది మహేష్, నాగరాజు, భాను, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కూడవెల్లిలో నేడు గోదా రంగనాయకుల కళ్యాణం

నవతెలంగాణ-దుబ్బాక

అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కూడవెల్లిలో రాధా రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు 'గోదాదేవి రంగనాయకుల కళ్యాణం, సత్యనారాయణ స్వామి' వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు శేష భట్టార్ శ్రీనివాసాచార్యులు తెలిపారు. పూజల్లో పాల్గొనే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దాచారంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-బెజ్జంకి



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల పరిధిలోని దాచారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ, బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు అధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సుమారు 75 మంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జంగపల్లి రాజశ్రీ, బొడిగే అక్షిత, మాశం పూజలకు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహిపాల్ రెడ్డి బహుమతులు అందజేశారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నూనె మహేష్‌కు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-తొగుట : ప్రమాదవశాత్తు ఇల్లు దగ్దం అవడం బాధాకరమని గ్రామ యువకులు అన్నారు. మండలంలోని చందాపూర్ గ్రామంలో నిన్న ప్రమాద వశాత్తు నూనె మహేష్ ఇల్లు దగ్ధమైన విషయం తెలిసిందే. ఆదివారం విషయం తెలుసుకున్న గ్రామ యువకులు మహేష్‌ను పరామర్శించి, తక్షణ సాయం రూ. 21వేలు నగదు అందించారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.

కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా కొట్టాల యాదగిరి



నవతెలంగాణ-గజ్వేల్ : రాజధాని లక్నోలో అఖిలభారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు వీరేంద్ర కశ్యప్ కోలి అధ్యక్షతన జరిగిన అఖిలభా రత కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదివారంగజ్వేల్ చెందిన నాచారం ట్రస్టు బోర్డు మాజీ చైర్మెన్ కొట్టాల యాదగిరిని ముదిరాజును జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు వీరేంద్ర కశప్ చేతుల మీదుగా నియమక పత్రాని అందుకున్నారు. కార్యనిర్వాక అధ్యక్షులు రొటాం భూపతి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లయన్ హనుమంతు ముదిరాజ్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.

దర్గా ఉర్సు ఉత్సవాల్లో దుబ్బాక ఎమ్మెల్యే

నవతెలంగాణ-తొగుట



మండలంలోని ఎల్లారెడి పేట గ్రామ పరిధిలోగల తాత్రోని గుట్ట బాబా షాదుల్లా దర్గా ఉర్సు ఉత్సవాల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో శనివారం అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధమైన విషయం తెలుసుకొని బాధితుడు నూనె మహేశ్ కుటుంబాన్ని పరామర్శించారు. జరిగిన విషయం తెలుసుకొని బాధితుడు నూనె మహేశ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

కొమ్మూరి, ముత్తిరెడ్డిల వ్యవహార శైలిని ఎండగట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల, జనగామ నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఈ ప్రాంత ప్రజలను దోచుకొని, విలువైన భూములను ఆక్రమించి, దోచుకున్న ఆస్తులను కాపాడుకోవడం కోసం ఇద్దరూ ఒకటై ఈ ప్రాంతాల ప్రజలను మోసగించాలని చూస్తున్న వీరి వ్యవహార శైలిని ఎండగట్టి గ్రామాల్లోకి రానివ్వకుండా తరిమికొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆదివారం కొంగరి వెంకట మావో అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శెట్టిపల్లి సత్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ శనివారం జనగామలోని బతుకమ్మ కుంట ప్రాంతంలో మార్నింగ్ వాక్ వంకతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కలిసి తిరుగుతూ సమావేశం ఏర్పాటు చేసుకొని చేర్యాల, జనగామ ప్రాంతాల్లో ఆక్రమించిన భూములను ఏ విధంగా కాజేయలని మంతనాలు చేసుకున్న విషయం టీవీ చానెల్, సోషల్ మీడియా ద్వారా తేటతెల్ల మైనది వాస్తవమని దీనిపై జనగామ, చేర్యాల ప్రాంత ప్రజలు స్పందించాల్సిన అవసరం ఉన్నదన్నారు. గతంలో చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన కూతురు తుల్జా భవాని రెడ్డి తోపాటు అతని అనుచరులు అక్రమంగా పట్టా చేసుకొని మత్తడి భూమిని ఆక్రమిస్తే దీన్ని వ్యతిరేకించి పోరాడిన 62 మందిపై ముత్తిరెడ్డి అక్రమంగా కేసులు పెట్టించడం జరిగిందని, దీనిపై లోకాయుక్తలో కేసులు వేయడం జరిగిందని ఈ కేసు ఉపసంహరణ కోసం, రెవెన్యూ డివిజన్ కోసం పోరాడుతున్న నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టించిన చేర్యాల ద్రోహి ముత్తిరెడ్డితో కొమ్మూరి కలిసి తిరిగి మంతనాలు చేసిన వ్యవహారాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో జనగామ, చేర్యాల ప్రాంతంలో ఆక్రమించిన భూములను కాజేయడం కోసమే ఇద్దరు ఒక్కటయ్యారని, వీరిద్దరిని మన ప్రాంత ద్రోహులుగా వారి వారి కుటుంబాల స్వార్థం చూసుకునే వ్యక్తులుగా వీరి వ్యవహార శైలి తేటతెల్లమవు తుందన్నారు. రాబోయే రోజుల్లో చేర్యాల ప్రాంతంలో ముత్తిరెడ్డి కబ్జా చేసిన చెరువు మత్తడి స్థలాన్ని, కొమ్మూరి అన్యాక్రాంతం చేసిన చేర్యాల మున్సిపల్ పరిధిలోని 984 సర్వే నెంబరు కేపీఆర్ నగర్ వెంచర్లో మున్సిపాలిటీకి ప్రజల సౌకర్యార్థం అప్పజెప్పకుండా ఆక్రమించిన రెండెకరాల భూమిని, చేర్యాల శివారు 1030 సర్వే నంబర్ లోని ఏడు ఎకరాల ఒక గుంట భూదాన్ భూములను కాజేయాలని చూస్తున్నారని అన్నారు. చేర్యాల చిరకాల వాంఛ అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, చేర్యాల పాత నియోజకవర్గం సాధించుకునే అంశాన్ని ఇద్దరు కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే రకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వీరిని గ్రామాల్లో తిరుగనివ్వకుండా ప్రజలు ఏకమై అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) చేర్యాల, కొమురవెల్లి మండలాల కార్యదర్శులు కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, తాడూరు రవీందర్, చేర్యాల పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, కాసెట్టి అంజనేయులు, తాడూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో అడ్డగోలుగా దోచుకున్నారు

- మాజీ సుడా చైర్మెన్ రవీందర్ రెడ్డి అక్రమలు బయటకు తీస్తాం



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్ : పదేండ్ల గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పేరుతో ఇర్కోడ్ గ్రామం లో రూ.కోట్ల సంపాదిం చుకున్నా 'ని వాటి అవినీతి అక్రమాలను పాల్పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లామని జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు అన్నారు. ఆదివారం సిద్దిపేటరూరల్ మండలం ఇర్కోడు గ్రామంలో విలేకరులతో వారు మాట్లాడుతూ గ్రామంలోని గుట్టలు, ప్రభుత్వ భూములు అన్ని అన్యాక్రాంతమయ్యాయాని, గ్రామ సర్పంచ్‌గా సుడా చైర్మెన్ గా వ్యవహరించిన రవీందర్ రెడ్డి ప్రభుత్వ భూములను గ్రామానికి సంబంధం లేని వ్యక్తులకు పంచిపెట్టారని అన్నారు. అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలోను స్థానికులకు కాకుండా, వేరే వాళ్లకు ఇండ్లను కేటాయించారని, ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారని ఆరోపించారు. గ్రామంలో ఎకరం స్థలంలో మైనింగ్ కోసం అనుమతి తీసుకొని 20 ఎకరాలకు పైగా మైనింగ్ చేస్తున్నారని ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. దేవాదాయ భూములను పెద్ద ఎత్తున కబ్జా చేశారని నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లను కోల్పోతున్న బాధితులకు రావాల్సిన డబ్బులను వారికి అందజేయకుండా ముప్పు తిప్పలు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే బాధితులకు చెక్కులను అందజేసినట్లు వివరించారు. ప్రజల సొమ్ము దోచుకున్న వారిని ప్రభుత్వం తప్పకుండా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడారి మల్లారెడ్డి, బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, నాయకులు కిష్టారెడ్డి, మల్లయ్య, మహిపాల్ రెడ్డి, కిషన్, శ్రీను పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిస కానీ సమాజం కావాలి

- జిల్లా కార్యవాహ నాగభూషణం



నవతెలంగాణ-సిద్దిపేట

వివేకానందుని స్ఫూర్తితో శారీర, మానసిక దారుఢ్యం కలిగి వ్యసనాలు లేని యువత దేశ పురోభివృద్ధికి ఎంతో అవసరం అని, అట్లాంటి వారి కోసం నేటి సమాజం ఎదురుచూస్తుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ నాగభూషణం అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన స్థానిక విక్టరీ టాకీస్ చౌరస్తాలో వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజం అనేక వ్యసనాలకులోనై, స్వార్థంతో సంకుచిత భావాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రపంచాన్ని వసుదైక కుటుంబంగా భావించిన వివేకానందుడు కుల, మతాలతో సంబంధం లేకుండా, అందరినీ తన సోదర సోదరీమణులుగా భావించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు ప్రవీణ్, తిరుపతి, తపస్ రాష్ట్ర బాధ్యులు సింగోజు జనార్ధన్, నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలపై వాహనదారులకు అవగాహన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్స వాల సందర్భంగా ఆదివారం హుస్నాబా ద్ పట్టణంలో వాహనదా రులకు యువకులకు ఏఎస్ఐ మల్లేశం, సుధాక ర్ సిబ్బందితో కలిసి రోడ్డు నిబంధ నలపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదా రుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్ద ని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

నవతెలంగాణ -నంగునూరు

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రాజ గోపాల్ పేట ఎస్సై అసిఫ్ సిబ్బందితో కలిసి అక్కెనపల్లి ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు వాహనదారులకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలకు, యువకులకు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు.

నవతెలంగాణ-తొగుట

ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని తొగుట ప్రొబిషనర్ ఎస్ఐ అరుణ్ సూచించారు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సిబ్బందితో కలిసి తొగుట ఆటో స్టాండ్ వద్ద వాహనదారులకు, యువకులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబం ధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటిం చాలని అన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని తెలిపారు. వాహనం నడిపేట ప్పుడు వాహనకు సంబంధించిన డాక్యు మెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండా లని అవగాహన కల్పించారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్సై విజయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామంలో ట్రాపిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైక్ పై వెళ్లేటప్పుడు ముగ్గురు కూర్చోవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, వాహనం నడిపేటప్పుడు డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పక ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం నేరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట కాంగ్రెస్ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కొండపాక

జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను జీవితంలో ఎప్పటికీ మరువకూడద ని కొండపాక ఎంఈఓ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో2010-11 ఏడాదిలో పదో తరగతి చదు వుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ నం ఆదివారం దుద్దెడలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులను సత్కరించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక రకంగా అండగా నిలవాలన్నారు. చదువు నేర్పిన బడిని మరవకూడ'దన్నారు. అప్పుడు ఈ పాఠశాలలో టీచర్లుగా ఉన్నవారు మాధవ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ప్రస్తుతం ఎంఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరితోపాటు ఉపాధ్యాయులు తిరుపతి, ప్రసాద్, హనుమాన్ దాస్ లను సత్కరించారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని రామవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 2001-02 బ్యాచ్‌కు చెందినటువం టి పదో తరగతి పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో భాగంగా విద్య బోధించిన ఉపాధ్యాయులను విద్యార్థు లంతా కలిసి శాలువలతో సన్మానించి, వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనాడు విద్య అభ్యసించిన విద్యార్థులంతా ఇప్పుడు మంచి స్థాయికి ఎదగడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ మంచి స్థాయిలో ఉంటే తల్లిదండ్రుల కంటే ఎక్కువ ఉపాధ్యాయులే సంతోషిస్తారని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులంతా కలిసి ఒకచోట కలవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, దశరథం, వెంకటరెడ్డి, రత్నం, ప్రభాకర్, రాంబాబు అరుణ రమేష్ వనజ భూమలింగం, రాజమణి అరుణ బాయ్, శ్రీధర్, వీరేశం, వెంకటేశం, శ్రీనివాస్, ప్రస్తుత పాఠశాల హెచ్ఎం శైలజ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2010-11 ఏడాదిలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులను శాలువా మెమొంటాలతో ఘనంగా సత్కరించి తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బండ మల్లన్న జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ, ఎస్ఐ

- జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- పటిష్టమైన భద్రతా, బందోబస్తు నిర్వహిస్తున్నాం
- దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్, ఎస్ఐ హరీష్ గౌడ్



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి, జంగపల్లి గ్రామాల శివారులో గల బండ మల్లన్న జాతర ఈ నెల 14న మంగళవారం జాతర ఉత్సవాలో భాగంగా ఆదివారం దుబ్బాక సిఐ పాలెపు శ్రీనివాస్, అక్బర్ పేట భూంపల్లి ఎస్సై హరీష్ గౌడ్‌తో కలిసి ఆలయ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కావాల్సిన పోలీసు బలగాలు సిబ్బందితో పాటు ముగ్గురు ఎస్ఐలతో పాటు ఏర్పాట్లు పూర్తి అయ్యిందని. జాతరలో దొంగలు, అపరిచితుల దృష్ట్యా భద్రత పెంచాం. భక్తులకు ఎవరైనా అపరిచితులు అనుమానాలు కనిపిస్తే ప్రత్యేక హెల్ప్ డెస్క్, లేదా సంబంధిత పోలీసులకు, అవసరమైతే డయల్ 100 చేయాలని అన్నారు. పోలీస్ సిబ్బంది, బండ మల్లన్న ఆలయ కమిటీ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

యువత గ్రామీణ స్థాయిలో నుంచి క్రీడల్లో రాణించి రాష్ట్ర, దేశ, ప్రపంచ స్థాయిలో క్రీడల్లో పాల్గొనాలని కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, దేశ, ప్రపంచస్థాయి క్రీడలకు ఎంపిక కావాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృఢత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. యువతన ప్రోత్సహించే విధంగా ప్రతి ఏడాది దూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఇలాంటి అవకాశాన్ని యువత సద్వి ని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దూరు మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మెన్ బనక శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, పాల్గొన్నారు.



చట్టాల రూపకల్పనలో ఎమ్మెల్సీల పాత్ర కీలకం

- పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

శాసనసభలోని ఎగువ సభలో చట్టాల రూపకల్పనలో ఎమ్మెల్సీల పాత్ర కీలకమని, ఉన్నత విద్యనభ్యసించిన పట్టభద్రులు ఎమ్మెల్సీల ఎన్నికల్లో ప్రధాన భూమిక పోషించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం బెజ్జంకి, గన్నెరువరం మండలాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవ్వగా పట్టభద్రులు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. వివేకానందుడి జయంతి సందర్భంగా ఆయన విగ్రహనికి, జ్యోతిరావు పూలే దంపతులు, చాకలి ఐలమ్మ అంబేద్కర్ విగ్రహాలకు నరేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని సత్యార్జునా గార్డెన్ యందు ఏర్పాటుచేసిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడారు. విద్యకు ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయిస్తే వృథావ్వదని, భవిష్యత్తులో దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఒక విద్యావేత్తగా పట్టభద్రుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం రుపొందించిన ఉద్యోగ కాలమాని అమలుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని భరోసానిచ్చారు. రానున్న రోజుల్లో పట్టభద్రుల సమస్యల పరిష్కారించేల శాయశక్తుల కృషి చేస్తానని. పట్టభద్రులు మొదటి ప్రధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

మండలాన్ని తిరిగి కలిపేలా కృషి చేయాలి.

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా మండలాన్ని గత ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలో కలిపారని, దీంతో విద్య, వైద్యం, ఉపాధి, రవాణ సౌకర్యాలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యావేత్త కొంపల్లి రవీందర్ నరేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.పట్టుదల, అంకుటిత దీక్షతో పోరాటాలు చేస్తే సాధించలేనిది ఏది లేదని, మండలాన్ని తిరిగి కలిపే అంశం ప్రభుత్వ దృష్టికి తీసుకువేళ్తానని నరేందర్ రెడ్డి హామీనిచ్చారు. పట్టభద్రులు,విద్యావేత్తలు హజరయ్యారు.

సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ఎంతో అవసరం

నవతెలంగాణ-గజ్వేల్



నేడు గజ్వేల్ లో డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ తెలిపారు. ఆదివారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం లో ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో నేడు కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తుండగా, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. యువత, చిన్నారుల్లో ఉత్సాహం నింపే క్రమంలో కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు, జంగం రమేష్ గౌడ్, యుడెం శ్రీనివాస్ రెడ్డి అస్గర్, డప్పు గణేష్, కొడకండ్ల బాలు, అరుణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణ

- డీపీఎల్ ఆర్గనైజర్ యాదగిరి



నవతెలంగాణ-మిరుదొడ్డి

సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని ధర్మారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌లను నిర్వహించడం జరుగుతుందని డీపీఎల్ ఆర్గనైజర్ యాదగిరి తెలిపారు. మండలంలోని ధర్మారం గ్రామంలోని యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 13న ప్రారంభం కానున్న ధర్మారం ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను ప్రారంభించేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి హాజరు కావడం జరుగుతుందన్నారు. ధర్మారం గ్రామంలోని క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గెలుపొందిన జట్టుకు ప్రైస్ మనీ తో పాటు బహుమతిని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎల్ నిర్వాహకులు వేణు ప్రశాంత్ పరశురాములు గణేష్ రమేష్ బాలరాజు పలువురు పాల్గొన్నారు

రోడ్లు, కల్వర్టులు, రిజర్వాయర్ కెనాల్ నిర్మించాలని గ్రామస్తుల ధర్నా

-రోడ్డుపై బైఠాయించి ప్ల కార్డులతో ధర్నా చేసిన గ్రామస్తులు

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని వంగపల్లి, గ్రామానికి రోడ్లు, కల్వర్టులు, రిజర్వాయర్ కెనాల్ పిల్ల కాలువలు నిర్మించాలని కోరుతూ గ్రామస్తులు పార్టీలకు అతీతంగా రోడ్డుపై బైఠాయించి ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వంగపల్లి, గ్రామం చుట్టూ ఉన్న రోడ్లన్నీ మట్టి రోడ్లుగా ఉండడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రేబర్తి, వంగపల్లి, గ్రామాల మధ్య రోడ్డుపై కల్వర్టు నిర్మించాలని. వంగపల్లి, వల్లంపట్ల, మధ్య వంగపల్లి, అమ్మపూర్, వంగపల్లి, ఉప్పరోని గడ్డ, గ్రామాల మధ్య బీటి రోడ్లు వెంటనే నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు సాగునీరు అందించేందుకు లద్నూర్, రిజర్వాయర్ నుంచి కెనాల్ ద్వారా పిల్ల కాలువలు నిర్మించి రైతులకు సాగునీరు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

నాణ్యత ప్రమాణాలు లేక ఇబ్బందులు

-కాంట్రాక్ట్ నిర్లక్ష్యంతో ఎన్‌హెచ్ పనులు అసంపూర్తి

నవతెలంగాణ-మిరుదొడ్డి

జాతీయ రహదారి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో జాతీయ రహదారి పనుల్లో భాగంగా రోడ్డు పక్కన మురికి కాలువలను ఏర్పాటు చేశారు. వాహనాల రాకపోకలతో మురికి కాల్వ కాస్త కృంగిపోయి నెలలు గడుస్తున్న మరమ్మత్తులు చేయకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి పనులు నిర్వహించే కాంట్రాక్టర్లకు అధికారులకు తెలియజేసిన పట్టించుకోకవ వడంతో మురికి కాలువలో మురికి నీరు చేరి దోమలు ఈగలు వ్యాపించి, రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు ప్రారంభమైన నుంచే మురికి కాలువలు కూలిపోతుంటే ఎలా ఉంటాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మురికి కాలువ పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు.

స్టేట్ ప్రాబుల్స్‌కు ఎంపికైన సిద్దిపేట కుర్రాడు

నవతెలంగాణ-సిద్దిపేట



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మాసంలో రాష్ట్రస్థాయిలో జరిగిన అండర్ 14 టోర్నమెంట్ లో వరుస సెంచరీలతో మెదక్ జట్టుకు విజయాన్ని అందించిన ఉంద్రాళ్ల సాయి హర్షిత్ యాదవ్ ను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన ప్రాబాబుల్స్ లో మెదక్ జిల్లా నుండి ఎంపిక చేశారు. ఎంపిక పట్ల ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి, సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కళ్లకుంట మల్లికార్జున్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాబ్లమ్స్ నుండి రాష్ట్ర జట్టును ఏర్పాటు చేసి ఈనెల 27 నుండి పాండిచేరిలో జరిగే జాతీయస్థాయి అండర్ 14 టోర్నమెంట్ లోపాల్గొంటారని వారు తెలిపారు. ఈ ఎంపిక పట్ల కోచ్‌లు మధు, విజయ్ బజ్జి, బాబు, అమీర్ జాని , కిషోర్ సంతోషం వ్యక్తం చేశారు.

సిఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ స్వాధీనం

నవతెలంగాణ-రాయపోల్



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి అప్పగించడం జరిగిందని రాయపోల్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంతూర్ గ్రామానికి చెందిన మన్నే కరుణాకర్ తన మొబైల్ ఫోన్ గత కొద్ది రోజుల క్రితం పోగొట్టుకున్నాడు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు.ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పతంగుల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విక్టరీ టాకీస్ చౌరస్తా వద్ద స్వామి వివేకానంద విగ్రహా నికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించా రు. అనంతరం వివేకానంద కాలనీలో పతంగుల పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ కొత్తపెల్లి వేణుగోపాల్, ఐపీసీ నేతి వేణు, జిల్లా సపోర్టింగ్ ఆఫీసర్ చింత రాజేంద్రప్రసాద్, జోన్ చైర్మెన్లు చకిలం రవి, హరి కిరణ్, క్లబ్ ప్రెసిడెంట్ మురం శెట్టి కుమార్, కోశాధికారి బెజగం రమేష్, పాల్గొన్నారు.

రాజకీయంగా మరింత ఎదగాలి

-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



ఆదివారం కొండపోచమ్మ ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మాట్లాడుతూ రమేష్ రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని ఆయన చెప్పారు. మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ మండలంలో బీ ఆర్ఎస్ నాయకుడు నిమ్మ రమేష్ వ్యక్తిత్వంగా రాజకీయంగా మంచి వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులను పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, మాజీ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సూర్య నమస్కార బృందం ఆధ్వర్యంలో ఆయనను సభ్యులు ఘనంగా సన్మానించారు.

వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

-మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకనంద విగ్రహానికి పూల మాల వేసి, జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూమత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక-చారిత్రిక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో చాటి చెప్పారు స్వామి వివేకానంద అని, తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారన్నారు. దేశ యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారు. స్వామీజీ అని అన్నారు. స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

-కొమురవెల్లి ఎస్ఐ రాజు

నవతెలంగాణ-కొమురవెల్లి



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కొమురవెల్లి ఎస్ఐ రాజు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆదివారం కొమురవెల్లి మల్లన్న ఆలయం వద్ద సిబ్బందితో కలిసి వాహనదారులకు, ప్రజలకు, ట్రాఫిక్, రోడ్డు నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ పేపర్లు కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన చెరుకు



నవతెలంగాణ-తొగుట

సింగరాల మల్లన్న దయతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జాప్తిలింగారెడ్డి పల్లి గ్రామ సమీపంలో సింగరాల మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిలువేరి రాంరెడ్డి, భూపాల్ రెడ్డి అధ్వర్యంలో మల్లన్న ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరు చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ చెరుకు విజ యు రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, నాయకులు దేవునూరి పాల్గొన్నారు.

వరి నారును వణికిస్తున్న చలి..!



నవతెలంగాణ-గజ్వేల్

రబీ సీజన్లో రైతుల సాగు చేస్తున్న వరి నారుకు చలి ప్రభావం చూపుతుంది. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పడిపోతున్నాయి. ఉదయం 13 డిగ్రీలు, మధ్యాహ్నం 30 డిగ్రీలు సాయంత్రం 18 డిగ్రీల చొప్పున వేరువేరుగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం చలి మధ్యాహ్నం వచ్చే సరికి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. చలి, వేడి ఉష్ణోగ్రతల వల్ల వరి నారుకు దెబ్బ పడుతుంది. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల తదితర ప్రాంతాల రైతులు వరినట్లు చివరి దశకు వస్తున్నాయి. పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు వరి సాగు పై ప్రభావం చూపేలా కనిపిస్తున్న యని రైతులు వాపోతున్నారు. సాధారణంగా ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి మొదటి వారం నుంచి ఉష్ణోగ్రతల్లో పెరుగుదల కనిపిస్తుంది కానీ ప్రస్తుతం పగటిపూట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలకు మించి నమోద వుతున్నాయి. దీనికితోడు వరి నాట్లు ఆలస్యమవుతున్నాయి. బోర్లలో నీటి లభ్యత, సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలతో చాలామంది రైతులు వరి సాగుకు శ్రీకారం చుట్టారు.

ఆలస్యంగా నాట్లు...

రబీ సీజన్లో జనవరి 15 వరకు వరి నాట్లు చివరిదశకు చేరుకుంటాయి. ఏప్రిల్, మే నెలలో పంట చేతికొస్తుంది. ఈ



సమయా నికి పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. విద్యుత్తు డిమాండు కూడా అధికంగా ఉంటుంది. అందుకే రైతులు జనవరి రెండో వారం వరకు నాట్లు పూర్తయ్యేలా చూసుకుంటారు. ఈసారి ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోవటంతో చలికి వరి నారు సరిగా ఎదగలేదు. ఫలితంగా నాట్లు మూడు, నాలుగు వారాలు ఆలస్యమవుతున్నాయి.

విద్యుత్తు శాఖ అప్రమత్తత అవసరం

జిల్లాలో 1.60 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. సుమారు 1.80 లక్షల బోర్లు వినియోగిస్తున్నట్లు అంచనా. వీటికి 28వేల ట్రాన్స్ఫార్మర్ ద్వారా కరెంటు సరఫరా చేస్తున్నారు. జిల్లాలో రోజుకు 9 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగిస్తుండగా, అందులో 5 మి. యూనిట్లు వ్యవసాయానికే వాడుతున్నారు. ఏప్రిల్, మే నెలల్లో సాగుకు 8మి. యూనిట్ల విద్యుత్తు అవసరం ఉంటుందని అధికారుల అంచనా. ఇప్పటినుంచే అప్రమత్తంగా వ్యవహరిస్తే కాని వరి పంట గట్టెక్కె పరిస్థితి ఉండదన్న అభిప్రాయాలు అధికారుల్లో వ్యక్తమ వుతున్నాయి.

చలి తీవ్రత బాగా ఉంది



వరి నారుపై చలి తీవ్రత బాగా ఉంది. నెలలు గడిచిన వరి నారు పెరగడం లేదు. చలి ఉష్ణోగ్రతలు ఉదయం రాత్రి ఎక్కువగా పెరుగుతున్నాయి. ఆ పైగా చలిగాలులు వీస్తున్నాయి. వ్యవసాయ అధికారులు సూచనలు పాటిస్తున్నాం.

- నక్క రాజయ్య రైతు మిరుదొడ్డి.

చలిని వరినారు తట్టుకోవడం లేదు



చలి ఉష్ణోగ్రతలు నుంచి వరి నారు ఎదగకుండా చేస్తుంది. వరి నారును చలి వణికిస్తుంది. నారు ఎక్కువగా ఎదగడం లేదు. సమయం బాగా పడుతుంది. వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు ఇస్తున్నారు. కొన్నిచోట్ల కాగితాలను రాత్రి కప్పి ఉదయం తీసి వేస్తున్నాం.

- రైతు బాబు. మిరుదొడ్డి.

నీటిని మార్చాలి..



వరి నారుకు నీటిని మార్చాలి. రాత్రి పెట్టిన నీరును ఉదయము తొలగించాలి. ఎక్కువ శాతం బోరు నీళ్ళు వాడితే కొంత వేడి ఉంటుంది. రైతులు రాత్రి పెట్టిన నీటిని వదిలిపెట్టి ఉదయం బోరు నీటిని వాడితే బాగుంటుంది. గజ్వేల్ మండలంలో 14 వేల ఎకరాలకు పైగా రబీలో వరి సాగు అయ్యే అవకాశం ఉంది.

-వ్యవసాయ అధికారి నాగరాజు. గజ్వేల్

మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, బతుకమ్మ చీరలు బంద్ చేసింది, 2500 ఇస్తానన్న మాట తప్పిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదివారం పట్టణంలో సంక్రాంతి సందర్భంగా 9వ వార్డ్‌లో నిర్వహించిన ముగ్గుల పోటిల్లో పాల్గొని, విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు పోవాలి. ఇవాళ వాస్తవానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి 2500 ఇస్తానని మాట తప్పిండ ని, బతుకమ్మ చీరలు, తులం బంగారం ఏగొట్టిండు, పాతవి బంద్ అయిపోయాయ్, కొత్త రాలేదని అన్నారు. ఇలా అన్ని విధాలుగా మహిళలకు ఎన్నో విషయాలు చెప్పి, ఆచరణకు అమలుకు నోచుకోని పరిస్థితి వచ్చిందని అన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో సిద్దిపేటలో చక్కగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసుకొన్నమని, ఎక్కడ మురికి వాసన లేకుండా, పచ్చదనం, పరిశుభ్రత తయారు చేసుకున్నామన్నారు. మంచి నీళ్ల గోస తీర్చుకున్నామని, ఇక్కడ కూడా మహిళల అభివృద్ధిలో ముందుకు తీసుకొని పోయామని, ఇంకా రాబోయే రోజుల్లో మన సిద్దిపేట రాష్ట్రంలో, దేశంలో అగ్రగామిగా ఉండే విధంగా కృషి చేద్దామన్నారు. ఇలాంటి ముగ్గుల పోటీలు పెట్టి మీలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని స్థానిక కౌన్సిలర్ చొరవ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రైతుల గోసను పట్టించుకోని ప్రభుత్వం

- పంటలకు నీళ్లిచ్చి రైతులను ఆదుకోవాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



మల్లన్న సాగర్ ప్రాజెక్టులో నిండా నీళ్లు ఉన్నాయని, నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని దుబ్బాక ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని లింగాపూర్ గ్రామ సమీ పంలో ప్రాజెక్టు కాలువను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలువ ద్వారా లింగాపూర్, ఎల్. బంజేరుపల్లి, వెంకట్రావుపేట, చెప్యాల, దొమ్మాట, సూరంపల్లి తదితర గ్రామాల రైతులకు మేలు చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కొత్త కాలువలు నిర్మాణం దేవుడెరుగు, పాత కాలువలు పూడిక తీయడం లేదన్నారు. ఈ ఏడాది నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో మల్లన్న సాగర్ నిర్మించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కాలువలు నిర్మించి రైతుల పొలాలకు నీళ్లు ఇవ్వాలని ఏడాది కాలంగా కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అనంతరం వరి నాట్లు వేస్తున్న మహిళలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దోమల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి, సుతారి రమేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందూర్ కాలేజీలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీపీ రాజు అన్నారు. శనివారం ఇందూరు కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబరాల్లో భాగంగా ఆటలు, పాటలు, ఫుడ్ స్టాల్ నిర్వహించి భోగి మంటలను పెట్టారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పతంగులను ఎగరవేశారు, స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ ర్యాంప్ వాక్, మరియు దాండియా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పి. రాజు మాట్లాడుతూ కళాశాలలో ప్రతి ఏడాది లాగా ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు చేసుకున్నామన్నారు. వివిధ పోటీలో విజయాలు సాధించిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బెనర్జీ, ప్రోగ్రాం కన్వీనర్, హెచ్ ఓ డి మెకానికల్ పోచయ్య ప్రోగ్రాం కో కన్వీనర్, సివిల్ హెచ్వోడీ శ్రీనివాస్, ఈఈఈ హెచ్ఓడి ఎల్ ఎస్ రావు, ఈసీఈ హెచ్ఓడి డాక్టర్ మల్లేశం, పాల్గొన్నారు.

రౌడీ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాలనర్సయ్య, మండల అధ్యక్షులు మల్లేశం

నవతెలంగాణ-చేర్యాల



ఇందిరమ్మ పాలన అని చెప్పుకొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రౌడీ పాలన కొనసాగిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం అన్నారు. బీఆర్ఎస్ మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీల హామీలు సంవత్సర పాలనలో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చకపోవడం కాంగ్రెస్ పార్టీ చేతగాని పాలనకు నిదర్శనం అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు, కార్యకర్తలపై భౌతిక దాడులకు దిగితే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కరుణాకర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ పుర్మ వెంకటరెడ్డి, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్, పెడతల ఎల్లారెడ్డి, యూత్ ఇంచార్జి శివగారిఅంజయ్య, దుర్గారెడ్డి, టౌన్ సెక్రెటరీ బురగోని తిరుపతి గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సింగరాల మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-తొగుట



సింగరాల మల్లన్న దయతో ప్రజలంతా పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని జప్తిలింగారెడ్డి పల్లి సమీపంలో ఉన్న సింగరాల మల్లన్న జాతరలో ఎమ్మెల్సీ డా వంటేరు యాదవరెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీ షన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య లతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్య క్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బక్క కనకయ్య ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. జాతర సందర్భంగా శ్రీ రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దోమల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి నాయకులు, సుతారి రమేష్, ఎం చంద్రారెడ్డి, కంది రాంరెడ్డి, చెరుకు లక్ష్మారెడ్డి, మంగ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాల పండుగ 'సంక్రాంతి'

- ఏన్సాన్పల్లిలో ముగ్గుల పోటీలు, ముందస్తు సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



తెలుగింటి సంస్కృతి, సాంప్రదాయాలకు సంక్రాంతి పండుగ నిదర్శనంగా ఉంటుందని మున్సిపల్ చైర్మెన్ మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్పల్లి గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ నాగుల స్రవంతి ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజున సాంప్రదాయబద్ధంగా గొబ్బెమ్మలతో, రేగి పండ్లు, గరక గడ్డితో ముగ్గులను అమర్చుకొని వాటిలో గొబ్బెమ్మలను పెట్టి పండగ చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుందని అన్నారు. ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద భోగిమంటల కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ ఎల్లం, స్థానిక నాయకులు ప్రశాంత్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద మండల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

గజ్వేల్: దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్‌లో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత ప్రధాన మంత్రి పదవి అందివచ్చినప్పటికీ తృణప్రాయంగా వదిలిన సోనియాగాంధీ ఆదర్శనీయులని కొనియాడారు. భవిష్యత్తులో దేశానికి కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

టీపీసీసీ అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో..ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి లోక్ సభ సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం గజ్వేల్‌లోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాంచారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులతో కలిసి శ్రీకాంత్ రావు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ నిండు నూరేళ్లు చల్లగా జీవించి, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి, తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, గజ్వేల్ టౌన్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, జాలిగామ మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నంగునూరు : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఏంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను నంగునూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్‌లు సంయుక్తంగా ప్రియాంక గాంధీ జన్మ దిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఎండీఇమ్రాన్ మాట్లాడుతూ ప్రియాంక గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని, దేశ ప్రజలకు సేవ చేయాలని ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. భవిష్యత్తులో



మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలుపొంది, కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని తీసుకవచ్చారనీ ప్రశంసించారు. బీజేపీ ప్రభుత్వం చేసున్న అన్యాయాలను ప్రశ్నించడంతో ప్రియాంక గాంధీ ముందుటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడె అశోక్ ,పోల్ రెడ్డి నగేశ్ ,శ్రీధర్ బడే నవీన్ , వివేక్, గోపి,అజయ్, పాల్గొన్నారు

అక్కన్నపేట : ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలను అక్కన్నపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, కట్కూర్ సింగిల్ విండో వైస్ చైర్మెన్ ముకుంద రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కరెంత్తు రవి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చొక్కం గణేష్, బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ చింతల బాలరాజ్, హుస్నాబాద్ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంద పరుశురామ్, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ బెజ్జంకి సారయ్య, మైనారిటీ సెల్ మండల ప్రెసిడెంట్ అక్బర్ బాషా, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

కోహెడ : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మెన్ బోయిని నిర్మల జయరాజ్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రియాంక గాంధీ రానున్న రోజులలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. వయోనాడ పార్లమెంటు సభ్యురాలుగా భారీ మెజార్టీతో గెలుపొంది





జాతీయస్థాయి రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ భీమిరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు జగన్ రెడ్డి, లక్ష్మణ్, నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట: ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు సిద్దిపేటలో కాంగ్రెస్ నాయకులు కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి, పీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం హాజరై మాట్లాడుతూ ప్రియాంక గాంధీ ఎంపీగా గెలుపొంది దేశంలో కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపడం జరిగిందన్నారు. ఇందిరాగాంధీ పోలికలతో ఉన్న ప్రియాంక గాంధీ ప్రజల అభిమానాన్ని చురగొన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొలను నరేష్, సందీప్ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

స్వామి వివేకానంద అందరికీ ఆదర్శప్రాయుడు

- పలు మండలాల్లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లో మండల యువజన సంఘాల అధ్వర్‌లో, మండంల పరిధిలోని వరదరాజ్ పూర్‌లో రోటరి క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ అధ్యక్షులు. తుమ్మ తుమ్మ కృష్ణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత తలచుకుంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. గ్రామాలలో అనేక సమస్యలు తీష్ట చేసి ఉన్నాయని, వీటిని గ్రామంలోని యువకులందరూ శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం చేయలేని చిన్న చిన్న పనులను యువత ముందుకు వచ్చి సమస్యల పరిష్కారానికి తోడుపాటున అందించాలన్నారు. శ్రీ శ్రీ వరదరా స్వామి దేవాలయంలో, భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించడంలో భాగంగా దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు, అంతం నర్సింలు, ఆగం రెడ్డి, ప్రదీప్, పురుషోత్తం పంతులు, గోపాల్ పంతులు, సీప సుధాకర్, వల్ల వేణు ,నల్గొండ రాజు, వడ్ల వెంకటయ్య, ఎరుకల సురేష్, నరసయ్య ఉన్నారు.

గజ్వేల్: యువజన సంఘాలు నెహ్రూ యువకేంద్ర, యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చెర్మెన్ జాక్కియూద్దీన్, యువజన ప్రతినిధులతో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని, సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త





వివేకానందుడు. ఈ సందర్భంగా ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, డాక్టర్ నరేష్ బాబు,వివిధ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు యువజన ప్రతినిధులు బాలకృష్ణ, శ్రీధర్ గౌడ్, నర్సింలు, సురేష్, నాగరాజు గౌడ్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక : స్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు. తన బోధనలతో దేశ సంస్కృతి, ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో బీజేపీ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు గొల్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా చేసుకున్నారు. బీజేపీ నాయకులు ఎస్ఎన్ చారి, సుభాష్ రెడ్డి, గాజుల భాస్కర్, పుట్ట వంశీ, ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, బావాజీ రమేష్, బాలరాజు, పలువురు పాల్గొన్నారు.

మద్దూరు: మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి రేబర్తి పీఏసీఎస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద చేసిన సేవలు మరువలేని అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, నాయకులు శ్రీనివాస్, కృష్ణారెడ్డి, వీరయ్య, రవి,గ్రామస్తులు పాల్గొన్నారు.

బెజ్జంకి: యువతకు స్వామి వివేకానంద ఆదర్శప్రాయుడని పీఏసీఎస్ చైర్మెన్ తన్నీరు శరత్ రావు కొనియాడారు. ఆదివారం మండల కేంద్రంలోని వివేకానంద యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు పీఏసీఎస్ చైర్మెన్ శరత్ రావు ముఖ్య అతిథిగా హజరై వివేకానంద స్వామి విగ్రహనికి వివేకానంద యువజన సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.







కాంగ్రెస్ బెజ్జంకి మండలాధ్యక్షుడి ఆధ్యర్యంలో..

యువ తకు వివేకానందుడి జీవితం స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కొనియాడారు.ఆదివారం మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహనికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యక్షుడు కర్రావుల శంకర్, నాయకులు పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శానగొండ శరత్, డైరెక్టర్ మచ్చ కుమార్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, జెల్లా ప్రభాకర్ పాల్గొన్నారు.

సిద్ధిపేట : వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య అన్నారు. స్వామి వివేకానంద 162 వ జయంతి పురస్కరించుకొని పాత బస్టాండ్ నుండి స్వామి వివేకానంద చౌరస్తా వరకు దేశం కోసం యువత పరుగు(రన్ ఫర్ నేషన్) నినాదంతో రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి, నగర కార్యదర్శి పరుశురాం, నగరు ఉపాధ్యక్షుడు లోకేష్, జోనల్ ఇంచార్జ్ అనీష్, సంజయ్, పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

నంగునూరు : నంగునూరు మండల కేంద్రంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలు వేశారు. జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, రజీనికర్ రెడ్డి, నరేశ్, పవన్ కుమార్, శివ, నవీన్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

తొగుట: స్వామి వివేకానంద జీవితం ఆదర్శనియం అని సామాజిక సమరసత వేదిక అఖిల భారతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్ ఉద్ఘాటించారు. ఆదివారం మండలంలోని గోవర్ధనగిరి మధిర గ్రామం చిన్న ముత్యంపేట గ్రామంలో



జరిగిన స్వామి వివేకానం ద జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వామి వివేకానంద బోధనలు అందరూ తెలుసుకోవాలని, బోధనలు పాటించి దేశ ఔన్నత్యానికి పాటు పడాలన్నారు. అనంతరం బస్తీలో పర్యటించి వారి సామాజిక, ఆర్థిక స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. సామాజిక సమరసత వేదిక చేపట్టిన కార్యక్రమాల గురించి తద్వారా వచ్చిన మార్పులను ఆయన తెలుసుకున్నారు. అందరూ చదువుకొని సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అప్పుడే ముత్యంపేట గ్రామం ఆదర్శంగా నిలుస్తుందని సూచించారు.కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు, సిద్దిపేట జిల్లా కన్వీనర్ మాలే రమేష్, కార్యదర్శి సంతోష్, తొగుట మండల కన్వీనర్ యాదగిరి, లక్ష్మణ్, రాజు, బాబు, సరస్వతి, సంధ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-టేక్మాల్



వివేకానంద 163వ జయంతి సందర్భంగా యువజన సంఘాల నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో నవ్య భారతి యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆ సంఘం అధ్యక్షులు నాయికోటీ భాస్కర్ పాల్గొని మాట్లాడారు. స్వామి వివేకానంద బోధనలు సదా అనుసరణీయమని, వారి జీవిత చరిత్ర యువశక్తికి ప్రేరణ అన్నారు నేటికి ఎప్పటికి అసలైన ఆదర్శం అంటే స్వామి వివేకానంద స్వామి అని అన్నారు. నేటి యువత స్వామి వివేకానంద ఆశయాలను పాటిస్తూ ఆయన బాటలో నడవాలని కోరారు. స్వామి వివేకానంద తత్వాలు, బోధనలు, ఆలోచనలు భారతదేశానికి ఆయనిచ్చిన గొప్ప సాంస్కృతిక సంపద అన్నారు. అందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప, నాయకులు మాన్ కిషన్, పాపయ్య, సిద్దయ్య, చింతా రవి, సుధాకర్, సురేష్, గోవింద చారి, కిషన్, సత్యం, యువజన సంఘాల నాయకులు బాల్ రాజ్, అంజయ్య, శేషు, దుర్గేష్, అనిల్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివేకనందుడి ఆశయాలు కొనసాగిద్దాం

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

నవతెలంగాణ-తూప్రాన్





తూప్రాన్‌లో స్వామి వివేకానంద163వ జయంతి వేడుకలు వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలవేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న వివేకానందుని విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సమక్షంలో పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి, మామిండ్ల జ్యోతి కృష్ణలు మాట్లాడుతూ వివేకవంతుడి ఆశయాలు కొనసాగిద్దామన్నారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి వివేకానందుడేనని కొనియాడారు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పల్లెర్ల రవీందర్ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, రాజు, నాయకులు నేత మహేందర్ రెడ్డి, రామునిగారి నాగరాజుగౌడ్, తుమ్మేట శ్రీనివాస్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ గౌడ్, బొంది సిద్దిరాములుగౌడ్, పల్లెర్ల బాలేశ్ గుప్త, డాక్టర్ ప్రదీప్ సింహ, అర్.నాగరాజు, తాటి లచ్చుల్, క్రాంతి ట్రాన్స్ పోర్ట్ రమేష్, కంతాయపాలెం వేణుగోపాల్, బిజెపి పట్టణ ప్రెసిడెంట్ భూమన్నగారి జానకిరామ్ గౌడ్, స్వర్గం వెంకటనారాయణ, ఏపురి రాజు భయ్యా, బద్రి, అడేపు మధు, దుర్గం నగేష్, చిత్ర ఆర్ట్స్ ధరిపల్లి భిక్షపతి, మణికంఠ, వివేకానంద నగర్ కాలని యూత్ సభ్యులు తుమ్మేట శ్రీనివాస్ యాదవ్, అర్.నాగరాజు, మాణిక్య యాదవ్, దుర్గరాజు యాదవ్, కొండల్ యాదవ్, భారత్ యాదవ్, భాను యాదవ్, టైలర్ శాంతారాం, వసుంధర శ్రీకాంత్, చంద వికాస్, దేవి హాస్పిటల్ డాక్టర్ వీర్రాజు,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ల అసంతృప్తి

- బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలే అవకాశం
- కాంగ్రెస్ వైపు చూస్తున్న సీనియర్ నాయకులు, ఉద్యమకారులు
- బీఆర్ఎస్‌లో గోడు వినే వారు కరువయ్యారు
- కనీస సమాచారం లేకుండా అవమాన పరుస్తున్నారు
- త్వరలోనే నర్సారెడ్డి సమక్ష్యంలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్న నాయకులు

నవతెలంగాణ-మనోహరాబాద్



తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడంతో పాటు ఉద్యమంలో రబ్బర్ బుల్లెట్లను సైతం తట్టుకుని ఆసుపత్రుల పాలైన పార్టీ కోసం పనిచేసిన తమకు బీఆర్ఎస్ పార్టీలో కనీస మర్యాద కూడా లేకుండా పోయిందని తమకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా తమను అవమాన పురుస్తున్నారని తాము మనస్తాపానికి గురై కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తెలంగాణ ఉద్యమకారులు సన్నద్ధమవుతున్నట్టు తెలిసింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా రాష్ట్ర సాధన కారుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ప్రతి పిలుపులో తాము ముందుండి ఉద్యమించామని అలాంటి తమకు పార్టీలో కనీస మర్యాద కూడా లేకుండా పోయిందని పార్టీ కోసం పనిచేసన నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సేవలను గతంలో గుర్తించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు వంటి మామిడి మార్కెట్ కమిటీలో స్థానం కల్పించినప్పటికి తనకు ఎలాంటి సమాచారాన్ని కూడా ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర సాదన కారుడు కేసీఆర్ ప్రాతినిద్యం వహిస్తున్న గజ్వేల్ నియోజక వర్గంలోనే పార్టీ కోసం పాటుపడిన ఉద్యమకారులకు కనీస మర్యాద దొరక్కపోవడం శోచనీయమని మాజీ వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగ్యానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. నియోజక వర్గంలోని మనోహరాబాద్‌లో జడ్పీ చైర్‌పర్సన్ ఇలాఖా అయినప్పటికి ఆయన కూడా పట్టించుకోవడంలేదన్నారు. మనోహరాబాద్‌కు కనీసం పార్టీ మండల అధ్యక్షులు కూడా లేని పరిస్థితి నెలకొంది. తమను ముందుండి నడిపే వారే కరువయ్యారని ఉన్న మాజీ జెడ్పీ ఛైర్‌పర్సన్ తమను కనీసం పట్టించుకోకుండా అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికి జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవెందర్‌రెడ్డి కూడా తమను సమన్వయ పరచడానికి ఉమ్మడి తూప్రాన్ కానీ మనోహరాబాద్‌లో కానీ కార్యకర్తలతో ఒక్క సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయలేదన్నారు. తమ గోడు వినిపించకునేందుకు ఒక్క నాయకుడు కూడా అందుబాటులో ఉండడంలేదని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజక వర్గమైనప్పటికి ఆయన కూడా తమను కలిసిన పాపాన పోలేదన్నారు. గజ్వేల్ నుండి మూడు సార్లు గెలిపించుకున్నప్పటికి అందుబాటులో లేరని కనీసం మూడవ సారి ఎమ్మెల్యేగా నైనా తమకు అందుబాటులో ఉండని పరిస్థితి నెలకొందని తెలిపారు. కేసీఆర్ కనీసం నియోజక వర్గంలోని నాయకులను కానీ కార్యకర్తలను కానీ కనీసం కలిసిన పాపాన పోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఫాంహౌజ్‌లో కలిసి ఫోటో దిగడానికి వెలుతుంటే మాజీ మంత్రి హరీష్‌రావ్ తనను వీపుపై కొట్టి ఫొటో దిగకుండా అడ్డుకుని తనను జడ్పి చైర్‌పర్సన్ ముందే అవమానపరిచారని మంగ్యానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను పార్టీ కోసం ఎన్నో ఉద్యమాలు చేశానని తాను ఒక అణగారిన కులానికి చెందిన వాడిననే తనను అవమానపరిచారని బీఆర్ఎస్ పార్టీలో మాలాంటి లంబాడ గిరిజన కులానికి చెందిన వారిని ఎదగనీయకుండా అణగదొక్కుతున్నట్టు ఆయన ఆరోపించారు. పార్టీలో తమకు జరుగుతన్న అవమానాలకు నిరసనగానే తాను కూచారం గ్రామ మాజీ సర్పంచ్ విఠల్‌యాదవ్‌తో పాటు ఉమ్మడి మండలంలోని సీనియర్ ఉద్యమ కారులు నాయకులు నిరుత్సాహంతో పార్టీ మారే యోచనలో ఉన్నట్టు ఆయన తెలిపారు. తామంతా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు త్వరలోనే ఉద్యమకారులమంతా కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సన్నద్ధమవుతున్నట్టు మాలోతు మంగ్యానాయక్ తెలిపారు.